**రూటు అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ల విధులు అత్యంత కీలకం..**



16లో.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 15, నవంబర్ 2024 | 16 పేజీలు




2 లో..

మహారాష్ట్ర, జార్ఖండ్, కేరళకు తెలంగాణ మంత్రులు

ఇక్కడ రైతుల గోస.. అక్కడ మంత్రుల గొప్పలు

విదేశీ పర్యటనలో మంత్రులు జూపల్లి, శ్రీధర్‌బాబు

విజయం కోసం కాంగ్రెస్ కూటమి కొత్త వ్యూహం

మహారాష్ట్రపై రేవంత్ పూర్తి స్థాయి ఫోకస్

# ఇక్కడ పాలన పాతర..

# అక్కడ ప్రచార జాతర

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త: పని పాతర పెట్టి ఊరు జాతర పోయిందనే సామెత చందంగా తెలంగాణ రాష్ట్రంలో పాలనకు పాతరేసిన తెలంగాణ మంత్రులు.. ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో మునిగి తేలుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీతక్క తదితరులు మహారాష్ట్ర, ఝార్ఖండ్, కేరళ రాష్ట్రాలకు క్యూ కడుతున్నారు. అక్కడి ఎన్నికల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు.మరో ఇద్దరు మంత్రులు విదేశీ పర్యటనల్లో బిజీగా ఉన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు లండన్, స్కాట్లాండ్ పర్యటనలో ఉండగా, మరో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మలేషియా పర్యటనలో ఉన్నారు. ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో, విదేశీ పర్యటనల్లో తలమునకలైన మంత్రులు సొంత రాష్ట్రంలో ధాన్యం, పత్తి కొనుగోళ్లు లేక రైతులు పడుతున్న గోసను మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలొస్తున్నాయి.

# ఎస్ ఆర్ యూనివర్సిటీలో గంజాయి కలకం..

5గురిని పట్టుకున్న నార్కోటిక్ టీం.

రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ విద్యార్థులు..




హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త: హన్మకొండ జిల్లాలోని ఎస్సార్ యూనివర్సిటీలో గంజాయి కలకలం రేపింది. గంజాయి తాగుతూ ఐదుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. గంజాయి సేవిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం (నవంబర్ 14) యూనివర్సిటీకి వెళ్లిన నార్కోటిక్ టీమ్.. ఐదుగురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు.

2 లో..

# నేడే కందికొండ జాతర

అభివృద్ధికి ఆమడ దూరంలో కొందికొండ గుట్ట

అటకెక్కిన పాలకుల హామీలు

జాతర ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్



2 లో..



కురవి,నవంబర్13,ప్రభాతవార్త: భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం శ్రీ లక్ష్మినర్సింహస్వామి అని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ప్రతి యెడాది కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కురవి మండలంలోని కందికొండ(కందగిరి) జాతర నిర్వహిస్తుంటారు. ఈ కొందికొండ జాతరకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీలక్ష్మినర్సింహస్వామి కళ్యాణాన్ని తిలకించి తరిస్తారు.

# ఎల్లారెడ్డిగూడెంలో వ్యక్తి దారుణహత్య

తీసుకున్న డబ్బు ఇవ్వలేదని కత్తితో దాడి

సంఘటనలో వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం

రఘునాథపల్లి, ప్రభాతవార్త : తీసుకున్న అప్పుడబ్బులు తిరిగి ఇవ్వడంలేదన్న నెపంతో ఓ వ్యక్తిపై కత్తితో దాడిచేయగా అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఎల్లారెడ్డి గూడెంలో బుధవారం అర్థరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...



2 లో..

# ఇక్కడ పాలన పాతర.. అక్కడ ప్రచార జాతర

**ఛలో మహారాష్ట్ర, జార్ఖండ్, కేరళ**

త్వరలో మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కేరళలోని వయనాడ్ ఎంపీ స్థానానికి రాహుల్‌గాంధీ రాజీనామాతో ఉప ఎన్నికలొచ్చాయి. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంకగాంధీ పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నికలు కాంగ్రెస్‌కు అత్యంత ప్రతిష్ఠాత్మకమైనవి కావడంతో విజయం కోసం నానా తంటాలు పడుతున్నారు.

**ఇక్కడ రైతుల గోస.. అక్కడ మంత్రుల గొప్పలు**

రాష్ట్రంలో ధాన్యం, పత్తి కోతలు మొదలై నెల గడుస్తున్నా.. వాటిని కొనుగోలు చేసే దిక్కులేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల పేరుతో తిరస్కరిస్తుంటే దిక్కులేక ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. రైతులు ఇక్కడ నానా గోస పడుతుంటే, తెలంగాణ మంత్రులు మాత్రం ఇతర రాష్ట్రాల్లో గొప్ప లు చెప్పున్నారనే విమర్శలొస్తున్నాయి. ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డినే ఈ విధంగా ప్రచారం చేస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**విజయం కోసం కాంగ్రెస్ కూటమి కొత్త వ్యూహం**

మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం కోసం కాంగ్రెస్ కూటమి కొత్త వ్యూహంతో ముందుకు వెళుతుంది. ముఖ్యంగా, అక్కడ తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రచారం కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫార్ములాను అమలు చేయాలని ప్లాన్ చేస్తుంది. ఇప్పటికే 40 మంది స్టార్ క్యాంపెయినర్ లిస్ట్‌లో ఉన్న రేవంత్‌ను ఫుల్ ఫ్లెడ్జ్‌గా ఉపయోగించుకోవాలని డిసైడ్ అయ్యిందట హై కమాండ్.. ఇలా రేవంత్ ఫాలోయింగ్‌తో మహారాష్ట్రలో దూసుకెళ్లాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలోనే మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి బీజేపీపై కౌంటర్ ఇచ్చారు. మహారాష్ట్ర ఎన్నికల్లో గ్యారంటీలపై రగడ కొనసాగుతోంది.. మహారాష్ట్రలో కాంగ్రెస్‌ని గెలిపిస్తే మరో తెలంగాణలా అవుతుందని ప్రధాని మోదీ ఇప్పటికే విమర్శలు సంధించగా.. తెలంగాణపై ప్రధాని మోదీ తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మహారాష్ట్ర ప్రజలకు వాస్తవాలు చెప్పడానికే వచ్చానని.. మోదీ అబద్ధాలు చెప్పడం ఆపే వరకు మేము వాస్తవాలు చెబుతూనే ఉంటామంటూ రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఇటీవల పేర్కొన్నారు. తెలంగాణలో 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని.. సాగు చట్టాలతో రైతులను అదానీ,అంబానీకి అప్పగించే కుట్ర మోదీ చేశారంటూ రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

**మహారాష్ట్రపై రేవంత్ పూర్తి స్థాయి ఫోకస్**

మహారాష్ట్రలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పూర్తి స్థాయి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. బీజేపీపై తన ప్రసంగాల్లో విమర్శలు చేస్తూ ప్రజలను కాంగ్రెస్ వైపు ఆకర్షించేందుకు ఆయన ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలిత ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రముఖ నేతలు ప్రచారంలో బిజీగా ఉన్నారు. రేవంత్ కూడా మహారాష్ట్రలోనే ఉంటూ పూర్తిగా ప్రచారంలో పాల్గొనాలని నిర్ణయించారు. రేవంత్ బలమైన ప్రసంగాలు, బీజేపీపై నేరుగా విమర్శలు చేసే తీరుతో ప్రచారంలో కీలకంగా ఉంటారని కాంగ్రెస్ నమ్ముతుంది.

# ఎల్లారెడ్డిగూడెంలో వ్యక్తి దారుణహత్య

మొదటిపేజీ తరువాయి



పరశురాములు(ఫైల్ ఫోటో)



మహేందర్ (నిందితుడు) ఫైల్‌ఫోటో

గ్రామానికి చెందిన గంపల పరశురాములు (36) భవన నిర్మాణ కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో గ్రామానికిచెందిన పర్వత్ మహేందర్ గ్రామంలోఇంటి నిర్మాణం చేపట్టేందుకు పరశురాములుకు పని అప్పగించాడు. పనిచేసే సమయంలో మృతుడు పరశురాములుతోపాటు అతడి భార్య సంధ్య పనికి వెళ్లేదని, ఈ క్రమంలో సంధ్య అనారోగ్యానికి గురై ఆస్పత్రికి వెళ్లగా వైద్యులు పరీక్షలు నిర్వహించి క్యాన్సర్‌గా గుర్తించారని దీంతో పరశురాములు తరుచు భార్యను ఆస్పత్రికి తీసుకెళ్లుతున్నాడని, అయినప్పటికీ రోగం నయం కాకపోవడంతో మహేందర్‌వద్ద పనిచేసిన డబ్బులకు బదులు మరికొన్ని డబ్బులు తీసుకొని పనిచేసి అప్పును తీర్చాడన్నారు. అయినప్పటికీ మహేందర్ తరుచుగా పరశురాములును డబ్బులు ఇవ్వమని ఇబ్బందులకు గురిచేస్తు ఉండేవాడని, ఇదే తరహాలో బుధవారం రాత్రి పరశురాములకు మహేందర్ ఫోన్‌చేసి ఇంటికి రమ్మని ఇష్టంవచ్చినట్లుగా దుర్భాషలాడుతుండగా పరశురాములు మహేందర్ ఇంటికి వెళ్లగా అదే విధంగా దుర్భాషలాడుతూ తన వద్ద ఉన్న కత్తితో పరశురాములు తలమీద నరికాడని, అంతటితో ఆగక విచక్షణారహితంగా కత్తితో దాడిచేయడంతో పరశురాములు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పరశురాములు వెనుకాలే వచ్చిన మృతుడి భారన, కుమారుడు ఇరుగు పొరుగువారికి విషయం తెలిపినాకూడా ఎవరూకూడా నిద్ర లేవదన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. సంఘటన విషయం తెలుసుకున్న ఏసీపీ భీమ్‌శర్మ సందర్శించి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# నేడే కందికొండ జాతర



మొదటిపేజీ తరువాయి

**స్థల పురాణం:**

పూర్వకాలంలో నందుడు అనే మహర్షి ఈ ప్రాంతంలో యజ్ఞయాగాలు చేసే వారని అందుచేతనే ఈ ప్రాంతానికి కందికొండ అని పేరు వచ్చిందని నానుడి. మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండల కేంద్రం 6కిలోమీటర్లు ప్రయాణించి భక్తులు కాలిబాటన కందగిరికి చేరుకుంటారు. అక్కడి నుండి రెండు అంచెలుగా కొండికొండ శికరాగ్రాన్ని చేరుకొని స్వామివారిని దర్శించుకుంటారు. మెట్లబాటతో పాటు బండరాళ్ళ మధ్యన సుమారుగా 600మీటర్ల వరకు దాటుకొని అక్కడ భక్తులు కాసేపు సేదతీరుతారు. అక్కడే ఉన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని కపూజలు నిర్వహించి గుట్టపైకి యవనిస్తారు.

**పుష్కరిణిలో భక్తుల స్నానం:**

కందగిరి పర్వతంపైకి ఎక్కిన భక్తులు గుట్టపై ఉన్న కొలనులో స్నానమాచరిస్తే సర్వరోగాలు పోతాయని ప్రగాఢ నమ్మకంతో స్నానమాచరిస్తారు. క్యూలైన్‌లో భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. గుట్టపైన ఉన్న ఆలయంలో స్వామివారు పుట్టలో ఉండి భక్తులకు దర్శనమిస్తారు. తిరుగుప్రయాణం కొనసాగిస్తూ తమ స్వస్థలాలకు చేరుకుంటారు.



**మాజీ మంత్రి కేటీఆర్ మాటలు నీటిమూటలేనా:**

గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు 2007లో కె.తారకరామారావు కందగిరి జాతరకు వచ్చి స్వామివారిని దర్శించుకున్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక ఇంతటి పురాతనమైన కందగిరి ప్రాంతాన్ని పర్యాటకకేంద్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రం ఏర్పడ్డాక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేటీఆర్ కందగిరి ప్రాంత అభివృద్ధికై 3కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. దీంతో ఈ ప్రాంత వాసులు కందగిరి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎన్నో ఆశలు పెట్టుకోగా ఆ హామీ నేటికి కార్యరూపం దాల్చకపోవడంతో వారి ఆశలు ఆవిరైయ్యాయి.

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగొద్దు:**

ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ గురువారం జాతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. కందికొండ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రం నలు మూలల నుండి భక్తులు వస్తారని అసాంఘిక శక్తులకు చోటులేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.

**జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పి:**

కందికొండ జాతర ఏర్పాట్లను గురువారం మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాత్ కేకన్ సందర్శించి పరిశీలించారు. భక్తులు పోలీస్ అధికారులకు సహకరించాలన్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులకు పలు సూచనలు చేశారు. జాతర సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

# ఎస్ ఆర్ యూనివర్సిటీలో గంజాయి కలకం..

మొదటిపేజీ తరువాయి

అనంతరం హాస్టల్ గదుల్లో సోదాలు చేసి నిల్వ ఉన్న గంజాయి నార్కోటిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తాగుతూ పట్టుబడ్డ విద్యార్థులను నార్కోటిక్ బ్యూరో పోలీసులు హసన్ పర్తి పోలీస్ స్టేషన్లో అప్పగించారు. క్యాంపస్ లో విద్యార్థులు గంజాయి తాగుతూ పట్టుబడటంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**పాలకుర్తి, నవంబరు 14 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలోని సిద్దార్థ విద్యాలయంలో చాచా నెహ్రూ పుట్టినరోజు, బాలల దినోత్సవం సందర్భంగా స్వయంపాలన విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విలువైన ఉత్తమ మైన ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యతను అనుకరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల ఊర్మిల, కరస్పాండెంట్ జక్కుల రవీందర్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు ఇస్తు ఉపన్యసించారు. ఇందులో భాగంగా ప్రాథమిక విద్యార్థిని విద్యార్థులు ప్యాన్సీ డ్రెస్ షో నిర్వహించారు.

# వాణి హైస్కూల్‌లో బాలల దినోత్సవం



**బచ్చన్నపేట, ప్రభాతవార్త :**

వాణి హైస్కూల్ బచ్చన్నపేటలో గురువారం బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకులు, స్వతంత్ర సమరయోధుల తోపాటు వివిధ వేషధారణలు పలువురిని ఆకర్షించాయి. అలాగే వివిధ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శింపచేశారు. ఈసందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ బి.సుమలత బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రీలత, శ్వేత, మౌనిక, శ్రీనివాస్, భవానీ, స్వాతి, హైమావతి, పద్మ, కపిల్‌దేవ్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో నెహ్రూజయంతి..:**

డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు భారత తొలి ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య..

*ప్రభాతవార్త సుబేదారి:*

వయో వృద్ధులకు సంబంధించిన కేసుల పరిష్కారానికి నిర్ణీత గడువులోగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం పరిధిలో వచ్చిన కేసుల పరిష్కారం కోసం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ వయో వృద్ధులకు సంబంధించిన కేసులను అధికారులు పరిష్కరించాలని అన్నారు. ట్రిబ్యునల్ లో నమోదైన కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. కేసుల పరిష్కారంలో భాగంగా ఇరువురికి కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. వయోవృద్ధులకు సంబంధించిన కేసులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఆర్డీవోల పరిధిలో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రవికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దేవస్థాన భూములు కబ్జా కాకుండా కాపాడాలి

*హసన్ పర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త.*

ఎర్రగట్టు దేవస్థానం భూములను కబ్జా కాకుండా, కబ్జాదారుల నుండి అధికారులు కాపాడాలని, దేవస్థాన అభివృద్ధి కమిటీ, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉమ్మడిగా కోరుతున్నారు. గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ లో కొంతమంది భూకబ్జా దార్ల నుండి ఈరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణంలో ఉన్నటువంటి భూములను కొందరు భూకబ్జాదారులు వాటిపై నకిలీ పత్రాలు సృష్టించి నిర్మాణం జరుగుతుండగా ఇవి దేవస్థాన భూములు అని నిలదీసి వారితో వాదించి అక్కడ నిర్మాణ పనులు ఆపిన హసన్ పర్తి కాంగ్రెస్ నాయకులు. స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ చూపి దేవస్థాన భూములకు హద్దులు నిర్ణయించాలని వెంకటేశ్వర స్వామి భక్తులు కోరుకుంటున్నారు. ఇప్పటికే చాలావరకు దేవస్థాన భూములు, కోనేరు కబ్జా కోరల్లో చిక్కుకొని ఉందని, సత్వరమే వాటిని కబ్జాకోరాల నుంచి కాపాడి, భక్తుల సౌకర్యార్థం ఉంచాలని వారు కోరుతున్నారు. కబ్జాదారులను



అడ్డుకున్న వారిలో దేవస్థాన కమిటీ సభ్యులు వెంకటస్వామి, పృధ్వి రాజు, నరసింహారాములు, జన్ను రవీందర్, కనపర్తి కిరణ్, రవి ప్రసాద్, పోతరాజు ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన తోటి మిత్రులు.శాయంపేట,

*నవంబర్ 14, ప్రభాతవార్త*



మండలంలోని మాంధారిపేట గ్రామానికి చెందిన చందనాల బుచ్చిబాబు తండ్రి సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తోటి చిన్ననాటి స్నేహితులు వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట కిషన్, గోరంట్ల శ్రావణ్, కార్తీక్ ,బుచ్చిబాబు, రాజు, రంగుమోహన్, బాసాని రమేష్, సునీల్, రాజేందర్ ,పులి చేరు నరేందర్, తిరుపతి పాల్గొన్నారు

## ఎల్ఓసీ అందచేసిన కోడూరు శివకుమార్

*బచ్చన్నపేట, నవంబరు 14 ప్రభాతవార్త :*



నిరుపేద కుటుంబానికి ఐదులక్షల రూపాయల ఎల్ఓసీ ని కోడూరు శివకుమార్‌గౌడ్ అందచేశారు. మండలంలోని కొన్నె గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన పసుల నాగమణి కిడ్నీ సమస్యతో బాధపడుతూ చికిత్సకు పెద్దమొత్తంలో డబ్బులు అవసరం కాగా విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్‌గౌడ్ వెంటనే విషయాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి వారికి రూ.5లక్షలు ఎల్ఓసీ మంజూరు చేయించారు. ఈసందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించిన డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డికి, కోడూరు శివకుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో పిట్టల బాలరాజ్, డా.అభినయ్, కొంక కనకరాజు, పసల కనకయ్య, యాట నరేష్, యాట రమేష్, నరసింహులు, నవీన్, మహేష్ పాల్గొన్నారు.

## నవోదయ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై ర్యాలీ.

*శాయంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద బాలల దినోత్సవం వేడుకను పురస్కరించుకొని నవోదయ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన పై విద్యార్థిని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.మారకద్రవ్యాల వల్ల వచ్చే అనర్థాలను తెలియజేస్తూ వాటి నిర్మూలనపై నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడి పృథ్వి, డైరెక్టర్ మామిడి అనురాధ, ఉపాధ్యాయులు శివకుమార్, రాజేందర్, వెంకట్, సందీప్ ,స్వాతి, మోనిక, సౌమ్య, నాగ ,లత, ప్రసన్న, మాధవి ,జయ ,జోష్ణ,విద్యార్థిని విద్యార్థు పాల్గొన్నారు

## విద్యార్థులకు మానసిక స్థైర్యం అవసరం

*బచ్చన్నపేట, నవంబరు 14 ప్రభాతవార్త :*

విద్యార్థులకు మానసిక స్థైర్యం అవసరం అని డా.గంగం సిద్దారెడ్డి అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొడ్వటూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంస్కృతిక కార్యక్రమాలకు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అరుంధతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాఠశాల పూర్వ విద్యార్థి డా.గంగం సిద్ధారెడ్డి ప్రభుత్వ వైద్యుడు వరల్డ్ మెంటలన అవర్ నెస్ టాపిక్స్ పై మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం అనేది చాలా అవసరం అని, విద్యార్థులు నెగిటీవ్ ఆలోచనకు దూరంగా ఉండాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు మంచి విషయాలపట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. నేటి యువత చెడు అలవాట్ల పట్ల ఆకర్సితులై జీవితాలను కోల్పోతున్నారన్నారు. ఉదయం లేచి యోగ, మెడిటేసన్ చేయాలన్నారు. చదువుప్ల ఏకాగ్రత అవసరం అని, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని, విద్యార్థులు టెన్‌జీపీఏ సాధించాలనే లక్ష్యంతో కృషిచేయాలన్నారు. అనంతరం డా.సిద్ధారెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గంగం బుచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు మహ్మద్ అంకుషావళి, జీఎన్‌స్వామి, కిషన్, ప్రభాకర్, సిద్దులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డీసీపీ

*జనగామ టౌన్, నవంబరు 14 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని గ్రేయిన్‌మార్కెట్‌లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జనగామ మార్కెట్ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ ఐకేపీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం 1లో బాలల దినోత్సవ వేడుకలు....

*రాజాపేట, నవంబర్ 14 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రంలోని రాజాపేట అంగన్వాడీ కేంద్రం 1 లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా అంగన్వాడి టీచర్ రాపాక భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లల్ని చాచా నెహ్రూ వేషధారణలతో తయారుచేసి బాలల దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు తల్లులు పాల్గొన్నాం



## ప్రతి బూత్‌లో వంద సభ్యత్వాలు నమోదు చేయాలి

### -బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల శేఖర్ రెడ్డి

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యత్వ కార్యచరణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల శేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి బూతులో కనీసం వందమంది సభ్యత్వం చేయాలని చేసిన వారికి క్రియాశీల సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మూర్చ రాష్ట్ర నాయకుడు బొట్టు అబ్బయ్య, జిల్లా స్పోప్ పర్సన్ బొబ్బిలింద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షుడు అంబోజు అంజయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మేడిసాగర్, మండల ఉపాధ్యక్షుడు సాయి రెడ్డి చంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మధు, గ్రామ శాఖ అధ్యక్షుడు లోడ్ వెంకటయ్య, బూత్ అధ్యక్షుడు పొడుగు వెంకటేశం,పి. విజయ్ ముప్పిడి ప్రవీణ్,బీజేవైఎం నాయకులు సూర్య, బండారు సాయి, బిజెపి నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి, గడ్డం స్వామి, సాయి తదితరులు పాల్గొన్నారు.






## జ్ఞాపకార్థంగా టీ షర్ట్ ల పంపిణి

మహాముత్తారం, నవంబర్ 14, ప్రభాతవార్త



బాలల దినోత్సవం పురస్కరించుకొని జెడ్పిహెచ్ ఎస్ మహాముత్తారం పాఠశాల లో పనిచేస్తున్న కదారి జయమధుకర్ రావు ఎస్ఏ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు తన తండ్రి కదారి జ్ఞాన ప్రకాశ రావు 10వ వర్ధంతి జ్ఞాపకార్థంగా పాఠశాలలో విద్యార్థులందరికి టీ షర్ట్స్ తహసీల్దార్ శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారేపల్లి (కె) ఆధ్వర్యంలో శంకరాంపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మరియు రేగులగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైస్ చైర్మన్ దబ్బేట స్వామి గురువారం ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జక్కుల అజయ్ కుమార్ , ఐలి రాజబాబు, దండ్రు రాజయ్య, వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఏఈవో సరిత మరియు రైతులు అశోక్,సంతోష్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశీవర్ధన్, ఒదెలు, శ్రీనివాస్, శంకరయ్య, నరసింహారెడ్డి, మధుసూదన్, శ్రీకాంత్ మరియు హమాలీలు బుచ్చయ్య, గట్టయ్య, ఓదెలు సీఈఓ ఎడ్ల సతీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే విద్యార్థులైన వేళ..

మహాముత్తారం, నవంబర్ 14, ప్రభాతవార్త



మహా ముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అనంతరం జరిగిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ..అన్ని వృత్తులలో కెల్ల ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఈ వృత్తిలో ఉన్న గౌరవం అంకితభావం మరే వృత్తిలో లేదని అన్నారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి అదే పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పాఠాలు బోధించడం ప్రశంసనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఒక రోజు ప్రధానోపాధ్యాయురాలుగా టి. రిషిత, జిల్లా విద్యాధికారిగా సౌజన్య, టీచర్లుగా హారిక, అన్విత, స్టెనిల, అక్షిత, అనురాధ, అజయ్, కీర్తన్, పౌల్, గణేష్, పిఈటి గా నిషాంత్, అనిలాశ్, ఆఫీసు సబార్డినేట్ వరుణ్ సందేశ్ లు వ్యవహరించారు. ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, అనిల్, సకారం నాయక్, కామిడి సతీశ్ రెడ్డి, చంద్ర కల, యాదగిరి, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, సిఆర్.పి బాపు, ఆర్ట్ టీచర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా కామిడి సతీశ్ రెడ్డి, సదయ్య, యాదగిరి లు వ్యవహరించారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త :



బాలల దినోత్సవంని పురస్కరించుకుని కాటారం మండలంలోని దేవరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వయంకృషి స్వచ్ఛంధ సేవ సంస్థ మరియు పిరమిల్ ఫౌండేషన్ సంయుక్తముగా నిర్వహించిన క్విజ్ , ఎస్సై మరియు డ్రాయింగ్ పోటీలలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రములో భాగముగా ముఖ్య అతిథిగా కాటారం మండల విద్యాధికారిని శ్రీదేవి మేడం మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో మెలిగి వారి యొక్క ఉన్నత భవిష్యత్తుకి పునాదులు వేయాలని అలాగే నేటి పిల్లలే రేపటి పౌరులు గా ఎదిగి భావి భారతాన్ని నిర్మించాలి అని వారు తెలిపారు. అలాగే మా పాఠశాలకు మొదటి సారిగా విచ్చేసిన స్వయంకృషి సంస్థ చేస్తున్న సేవలను వారు కొనియాడారు. అలాగే స్వయంకృషి స్వచంద సేవ సంస్థ ఫౌండర్ కొట్టే సతీష్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో చదివే 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించాలని ముఖ్య ఉద్దేశ్యము తో 10/10 జీపీఏ సాధించిన బాలికలకు 5000 రూపాయలు, బాలురకు 3000రూపాయలు అందచేస్తారని తెలపటం జరిగింది. కార్యక్రమము అనంతరం ఈ పోటీలలో పాల్గొన్న పిల్లలకు స్వయంకృషి టీం బహుమతులు అందచేయటం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ బాబు , కిషన్ నాయక్ , సంపత్ , పరంసింగ్ , రాజయ్య , నర్సమ్మ , పద్మ మరియు స్వచంద సంస్థ సభ్యులు సందీప్ , రాజశేఖర్ ,హైమద్ ,బాకీయమన్ మరియు భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు

కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారేపల్లి(కె) ఆధ్వర్యంలో సహకార వారోత్సవాల సందర్భంగా వైస్ చైర్మన్ దబ్బేట స్వామి చేతుల మీదుగా సహకార జెండా ఆవిష్కరణ మహోత్సవం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డైరెక్టర్లు జక్కుల అజయ్ కుమార్ , ఐలి రాజబాబు, దండ్రు రాజయ్య. రైతులు మరియు సీఈఓ ఎడ్ల సతీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- స్వయంపాలన, ఫ్యాషన్ పరేడ్ తో అలరించిన విద్యార్థులు**

కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావులు పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలలో విద్యార్థులే టీచర్ల మాదిరి స్వయంపాలన చేసి చిన్నారులకు పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థుల ఫ్యాషన్ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జెన్కోలో మాకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కు వినతి**

మల్హర్ రావు, నవంబర్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల, కాపురం గ్రామాల జెన్కో ఉపరితల బొగ్గు గనుల వలన నిర్వాసితులు గా మారిన తమను ఆదుకోవాలని భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసరపు రవి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసు ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జెన్కో సంస్థ బొగ్గు తవ్వకాల కోసం భూమిని సేకరిస్తున్న సమయంలో తాడిచర్ల కాపురం గ్రామాల్లోని కొంతమంది రైతులకు నష్టపరిహారం అందించడం లేదని, ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన సన్న ,చిన్న కారు రైతులని, కాపురం శివారులోని488, 489, 574,586 సర్వేనెంబర్ లో రైతులకు నష్టపరిహారం అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు బొగ్గు తవ్వకాల కోసం భూసేకరణ చేస్తున్న సమయంలో గ్రామస్తులతోని, రైతులతో సమావేశం ఏర్పాటు చేసిన. ఆనాటి జెన్కో అధికారులు తాడిచర్ల గ్రామంలోని నిరుద్యోగులకు జెన్కోలో మూడు వేల ఉద్యోగాలు కల్పిస్తామని గతంలో హామీ ఇచ్చారని వాటిని నేటి వరకు అమలుపరచలేదని, మా జీవనోపాధికి ఆధారమైన భూములను కోల్పోయి మేము ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని, అధికారులు గతంలో చెప్పిన మాదిరిగా మా గ్రామంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా వినతి పత్రం ద్వారా తెలియజేశారు ఆనాడు మా వ్యవసాయ భూములను తీసుకున్న జెన్కో సంస్థ బొగ్గు తవ్వకాల ప్రాంతానికి దగ్గరగా ఉండి డేంజర్ జోన్ లో మా ఇండ్లు ఉన్నందున మమ్మల్ని సురక్షిత ప్రాంతాలకి తరలించాల్సిందేనని జన్కో సంస్థ గతంలో మేము నివాసముంటున్న ఇళ్లను సర్వే చేసి నెంబర్లు వేసినారు, ఓపెన్ కాస్ట్ ప్రారంభమై ఏడు సంవత్సరాలు గడుస్తున్న మమ్మల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించలేదు మేము నివాసముంటున్న ఇండ్లు బ్లాస్టింగ్ దాటికి తట్టుకోలేక బీటలు వాడుతున్నాయి ఒకటి రెండు ఇండ్లు నేలమట్టమయ్యాయి ప్లాస్టింగ్ తర్వాత వచ్చే ఎక్కువగా దుర్వాసనను వెదజల్లుతుంది దీనివలన చిన్న పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు వృద్ధులకు శ్వాసకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారు వేసవికాలంలో నీటి ఎద్దడికి గురవుతున్నామని తెలియజేశారు ప్రస్తుతం ఏఎంఆర్ కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులు శ్రమ దోపిడి గురవుతూ తక్కువ వేతనానికి పని చేస్తున్నారు దీంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ సతమతమవుతున్నారు వారిని ఆదుకునే విధంగా ఉద్యోగస్తులకు జీవో జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా భూనిర్వాసిత కమిటీ మంత్రికి విన్నవించారు.

## లిటిల్ ఛాలెంజర్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

మహాదేవపూర్(కాటారం), నవంబర్ 14, ప్రభాతవార్త :



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైజింగ్ స్టార్ ప్రైవేటు విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలలో విద్యార్థులే టీచర్ల మాదిరి స్వయంపాలన చేసి చిన్నారులకు పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థుల ఫ్యాషన్ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజులా రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్

ప్రభాతవార్త సుబేదారి:

బాలల దినోత్సవం, మానవతావాది తోపుడు బండి సాదిక్ గారి స్మారకార్థం గురువారం రోజున వడ్డేపల్లిలోని ఒయాసిస్ చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, అల్పాహారం అందజేభారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత దేశ మొదటి ప్రధాని నెహ్రూ గారికి పిల్లలు అంటే ఎంతో ఇష్టమని అన్నారుదేశ భవిష్యత్ తరగతుల గదుల్లో, చిన్నారుల చేతుల్లో ఉందని అన్నారుప్రపంచంలో అత్యధిక యువ శక్తి కేవలం భారతదేశంలోనే ఉందని తెలిపారుషేక్ సాదిక్ అలీ గారు మానవతావాది అని కొనియాడారుచిన్నారులకు ఉచితంగా పుస్తకాలు అందించి, వారి విజ్ఞానాభివృద్ధి తోడ్పాటునందించిన మంచి మనసు ఉన్న మనిషి అని కొనియాడారుచంద్ర ప్రకాశ్ గారు అనాథలను చేరదీసి వారి బాగోగులు



చూసుకోవడం అభినందనీయమని అన్నారుఒయాసిస్ చారిటబుల్ ట్రస్ట్ కు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా 30 ఏండ్లుగా వారు చేస్తున్న సేవలను కొనియాడారుకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇమ్మడి రాజు లోహిత, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నర్సింగ రావు(చిన్న), విద్యార్థి నాయకులు గంధ్రకోట రాకేష్ యాదవ్, స్నేహిత్, నాయకులు ఆకుల మధు, మహేందర్, ప్రదీప్, ఉమేర్, హుస్సేన్, రవి, జేకే, అనిల్, నాగరాజు, విజయలక్ష్మి, సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ లో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రభాతవార్త సుబేదారి: హనుమకొండ

జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో హంటర్ రోడ్డు లోని మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ముఖ్య అతిథి గా హాజరై ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ ఉద్యోగుల కోసం మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఆసుపత్రి యాజమాన్యం వైద్య సేవలను అందించేందుకు ముందుకు రావడం పట్ల అభినందనలు తెలిపారు. వైద్య శిబిరాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా మధుమేహ బాధితుల సంఖ్య పెరుగుతూ ఉందని అన్నారు. మధుమేహానికి సంబంధించి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభించే మందులను మధుమేహ బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మెడికవర్ ఆసుపత్రి మెడికల్ విభాగం సూపరింటెండెంట్ నవీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని కలెక్టరేట్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించిన వైద్యులు వైద్య శిబిరానికి వచ్చిన ఉద్యోగులను పరీక్షించి మందులను అందజేశారు. జనరల్ మెడిసిన్, బిపి, షుగర్, కార్డియాలజీ, ఆర్థో, నెఫ్రాలజీ వైద్య సేవల ప్రత్యేక వైద్యుల ఆధ్వర్యంలో ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గిరీష్ లోయ, డాక్టర్ పూర్ణచంద్, డాక్టర్ శ్రవణ్ కుమార్,డాక్టర్ రత్న కార్తిక్, సిబ్బంది, పాల్గొన్నారు

## బిజెపి విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న దేశవ్యాప్త నిరసన

నవంబర్ 14, ప్రభాతవార్త బాలసముద్రం :

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 26వ తేదీన దేశవ్యాప్తంగా నిరసనలు చేయాలని అందులో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు.. గురువారం హనుమకొండ రామ్ నగర్ లోని సుందరయ్య భవన్ లో సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిందిఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల కాలంలో బిజెపి అనుసరించిన విధానాల మూలంగా దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని దీంతో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం తో సామాన్య ప్రజలు కార్మికులు బ్రతకలేని పరిస్థితి ఏర్పడిందని కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించడంలో బిజెపి పూర్తిగా వైఫల్యం చెందిందని రమేష్ విమర్శించారు బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్ లను రద్దు చేయాలని కార్మికులకు అనుకూలమైన పాత చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు దేశ రైతాంగానికి మద్దతు ధర కల్పిస్తామని అందుకోసం చట్టం తెస్తానని దేశ ప్రజల సాక్షిగా హామీ ఇచ్చిన ప్రధాని దానిని అమలు చేయకుండా మద్దతు ధర కల్పించకుండా రైతులను కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన అన్నారు స్వామినాథన్ కమిషన్ ను అమలుపరిచి దేశ రైతాంగాన్ని ఆదుకోవాలని





కోరారు ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని 200 రోజుల పని దినాలు రోజుకు 600 రూపాయల కూలీని ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రోత్సాహకాలు అందించి వాటిని బలోపేతం చేయాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు దేశంలో పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలు మతోన్మాద చర్యలను నిరసిస్తూ కార్మిక రైతాంగ ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం ఈ నెల 18వ తేదీన జాతీయ కార్మిక సంఘాలు రైతు సంఘాలు వివిధ రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ మెట్టు రవి పుల్లా అశోక్ బి మహేష్ సంఘాల మొగిలి ఎన్ రజిత కే రవీందర్ స్వప్న మంద మల్లేశం కారు ఉపేందర్ అనిల్ ఆకుతోట రామచందర్ బానోతు వెంకన్న లతోపాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## విజేతల స్ఫూర్తి, జయాపజయాల సందేశంతో ముగిసిన వేడుక

ప్రభాతవార్త నవంబర్ 14

ఈ నెల 11నుండి ప్రారంభమైన పదవ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి విజేతలకు బహుమతులను అందజేసిన వారిలో వరంగల్ డీసీవో శ్రీమతి పి. అపర్ణ, హనుమకొండ డీసీవో శ్రీమతి డి. ఉమామహేశ్వరి, మరియు వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు ఉన్నారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల రాయపర్తి నందు జరిగిన పదవ జోనల్ స్థాయి క్రీడలలో అండర్ 14 ఇండివిజువల్ చాంపియన్ షిప్ లో టి. అంజలి (నరసింహులపేట), అండర్ 17 విభాగంలో డి. వర్షిణి తేజ (రాయపర్తి), అండర్ 19 విభాగంలో లయశ్రీ (రాయపర్తి) విజేతలుగా నిలిచారు.అండర్ 14 గేమ్స్ చాంపియన్ షిప్ లో హసన్పర్తి, అండర్ 17 విభాగంలో మడికొండ, అండర్ 19 విభాగంలో పరకాల టీమ్ లు విజేతలుగా నిలిచాయి.అండర్ 14 గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఓవర్ ఆల్ చాంపియన్ షిప్ నరసింహులపేట టీమ్, అండర్ 17 మరియు అండర్ 19 గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఓవర్ ఆల్ చాంపియన్ షిప్ రాయపర్తి టీమ్ లు సాధించాయి.ఈ సందర్భంగా డీసీవో శ్రీమతి పి. అపర్ణ మాట్లాడుతూ, ఆటలో గెలిచిన వారు, ఓడిన వారు అందరూ ఆటను నేర్చుకునే వెళ్లాలని, గెలుపు, ఓటములు సహజమని, గెలిచినా ఓడినా ఆటలో పాల్గొనడం ముఖ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో రాయపర్తి ప్రిన్సిపాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ (శినిగ్గి), ఫిజికల్ డైరెక్టర్స్ (శిద్దీ), సిబ్బంది, నాలుగవ తరగతి ఉద్యోగులు మరియు ఆరోగ్య సిబ్బంది చేసిన కృషిని ఆమె ప్రశంసించారు, అందరి సమన్వయంతో ఈ జోనల్ స్పోర్ట్స్ మీట్ విజయవంతంగా ముగిసిందని తెలియజేశారు. డీసీవో శ్రీమతి డి. ఉమామహేశ్వరి వందన సమర్పణ చేశారు.







## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి, మంచివారితో స్నేహం కొనసాగించాలి

ప్రభాతవార్త సుబేదారి:





గురువారం రోజున రోజున బాలల దినోత్సవం సందర్భంగా ఆటో నగర్ లోని బాలుర పరిశీలక గృహము లో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నెహ్రూ గారి చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేపించి, అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలిసీ, తెలియని వయసులో చేసిన తప్పులు తిరిగి పునరావృతం చేయకుండా, చట్ట వ్యతిరేక పనులకు స్వస్తి చెప్పి, క్రమశిక్షణతో కూడుకున్న జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. మంచి మిత్రులతో సహవాసం చేయాలని, చెడు స్నేహం చేయరాదన్నారు. ఇకనైనా చట్టవ్యతిరేకమైన పనులను మానివేసి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునేలా వ్యవహరించాలని సూచించారు. తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేలా నడుచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలుర పరిశీలక గృహంలో పరిసర ప్రాంతాలను, రిజిస్టర్ లను, ఆహార సరుకులను, రోజువారి ఆహార నియమావళిని, ఔషధాలను, సి.సి.కెమెరాలను తనిఖీ చేయడం జరిగింది. ఎల్లప్పుడూ పరిసరాలను, గదులను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అని సిబ్బందికి సూచించారు. బాలురకు అందిస్తున్న వసతులు, ఆహార పదార్థాల నాణ్యత ను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సహాయ సహకారాలకైననూ బాలురు ఎవరైననూ న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి, తగిన సహాయం పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, హోమ్ సూపరింటెండెంట్ వి. శ్రీదేవి, జువైనల్ బోర్డు మెంబర్లు యం.సుభాష్, డా.గోపికా రాణి, హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## జైతురా తండ ఐకెపి సెంటర్ వద్ద భార్య భర్తకు ధాన్యం కుప్పను నేర్పడానికి వెళ్తుండగా విద్యుత్ ఘాతం

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 14

స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు రాయపర్తి మండలం,జైతుర్నా తండాకు చెందిన గుగులోతు లీలా బాలరాజు దంపతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు పడుతుండగా ప్రమాదవశాత్తు బాలరాజుకు విద్యుత్ ఘ్మాత తగిలి,అస్వస్థతకు గురికావడంతో వారిని పరామర్శించి,కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి,మెరుగైన వైద్యం కోసం పట్టణ ఆస్పత్రికి తరలించిన.... మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి

## నేడు డయల్ యువర్ ఆర్ ఎం ప్రోగ్రాం

, నవంబర్ 14 ప్రభాతవార్త బాలసముద్రం :



టీజీఎస్ఆర్ టి సి వరంగల్ రీజియన్ పరిధిలో నేడు 15.11.24 ఉదయం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు (12 ను 13 గంటలు)డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమాన్ని నిర్వహి ంచనున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీ డి విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ రీజియన్ పరిధిలో బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు ఫోన్ నెంబర్ 9959226056 కి ఫోన్ చేసి రీజియన్ లోని బస్సు సర్వీసులు, ప్రయాణికుల సర్వీసులు మెరుగుదలకు సలహాలు సూచన లు ఇవ్వ వలసిందిగా ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు

# బాలల ఈ సమాజానికి అమూల్యమైన సంపద

.. జిల్లా కలెక్టర్ దివాకరా టి.ఎస్

**ములుగు జిల్లా ప్రభాత వార్త,** గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా సంక్షేమ అధికారి కె.శిరీష అధ్యక్షతన జాతీయ బాలల హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలలు ఈ సమాజానికి అమూల్యమైన సంపద అని, వారంతా తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలనీ,అప్పుడే సమాజంలో బాలల పైన హింస తగ్గే అవకాశం ఉందని అన్నారు. బాల బాలికలు ఎలాంటి వివక్షకు గురికాకుండా చక్కగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.ములుగు జిల్లా మారుమూల ప్రాంతమైనప్పటికీ ఇక్కడి పిల్లలు చక్కగా చదువుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. అనంతరం ఆర్జెడి రూన్సీ లక్ష్మీ మాట్లాడుతూ బాల బాలికలు



ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్న ఎదగాలని, ఈ సమాజంలో ఉన్న మూఢ కట్టుబాట్లను చేరిపేసి సమాజంలో ఉన్నతంగా అభివృద్ధి చెందాలని సూచించారు. బాలలు తమ హక్కుల పైన అవగాహన కలిగి ఉంటే తద్వారా చట్టపరమైన సహకారాన్ని పొందడానికి వీలుంటుందని అన్నారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి కె.శిరీష మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పిల్లలంతా సమ్మక్క సారలమ్మ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ధైర్యంతో సమాజంలో ఎదగాలని అన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే.ఓంకార్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ విభాగము జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ లో ఆధ్వర్యంలో జిల్లాలో అందిస్తున్న బాలల రక్షణ సేవలను గురించి వివరించారు.అనంతరం ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా నుండి జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులను ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ మాట,ఆట, పాటలతో కార్యక్రమాన్ని హోరెత్తించారు. ఆ తదనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యం లో రూపొందించిన బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో సిడిపిఓ లు జి.మల్లీశ్వరి, ఈపి.ప్రేమలత, ధనలక్ష్మి బాల సదనం సూపరింటెండెంట్ సుమతి, సూపర్వైజర్ రమాదేవి, డిసిపియు, సిహెచ్ఎల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చదువులకు నిలయం... గ్రంథాలయం

...ప్రతి ఒక్కరూ చదువుకుని మంచి జీవితాన్ని పొందాలి...

ప్రతి రోజూ పుస్తకాలు పఠనం అలవాటు చేసుకోవాలి

బాలల దినోత్సవానికి ప్రత్యేక ఉందన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా ప్రభాతవార్త,** గురువారం జిల్లా కేంద్రంలోని లైబ్రరీ కార్యాలయంలో 57వ జాతీయ గ్రంథాలయం దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు జరిగే వివిధ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు బానోత రవిచంద్ర తో కలిసి జ్యోతి ప్రజలను చేసి వారోత్సవాలను ప్రారంభించారు.జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదవారి కుటుంబంలో పుట్టినందుకు పిల్లలు సంతోషించి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలనీ సూచించారు.దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయంలో దేశంలోని ప్రజలు కడుపేదరికంలో ఉంటూ తినడానికి తిండి దొరకక అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో జవహర్లాల్ నెహ్రూ పిల్లలు చదువుకోవడానికి పలు కార్యక్రమాలను ప్రారంభించడంతో ఈరోజు పిల్లల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.విద్యార్థినీ,విద్యార్థులు 22 సంవత్సరాల లోపు ఉన్నత చదువులు చదివి మంచి జీవితాన్ని ఎంచుకోవాలని, చిన్నతనంలో ఎవరికి ఏమి తెలియదని పుస్తక పఠనం ద్వారానే అన్ని విషయాలు తెలుసుకోగలుగుతారని సూచించారు. గ్రంథాలయం చదువుల నిలయం అని, ప్రతి రోజూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలనీ, జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా పిల్లల దినోత్సవం జరుపుకోవడానికి ప్రత్యేకత ఉందని, ప్రతి ఒక్కరు చదువుకొని మంచి జీవితాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. మంచి అవకాశాలను వృధా



చేసుకోకుండా మంచి మనిషిగా మెదులుతూ పదిమందికి సహాయపడే కార్యక్రమాలు నిర్వహించాలని,పిల్లలు తమ తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని అన్నారు. తాను సైతం ఒక చిన్న పల్లెటూరు గ్రామంలో జన్మించానని తమ తల్లిదండ్రులు పూజ సామాగ్రి అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న సమయంలో పాత పుస్తకాలను ముందు వేసుకుని పలు విషయాలు తెలుసుకొని నేడు ఈ స్థాయికి చేరుకున్నానని పిల్లలకు తెలియచేశారు.తమతల్లిదండ్రులు సైతం పెద్దగా చదువుకోలేదని తాను చిన్నప్పటి నుండే ఇంగ్లీష్ మాట్లాడుకోవడం నేర్చుకున్నానని, మంచి చదువులు చదివితే ఏదైనా సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. తాను చదువుకుంటున్న సమయంలో విద్యా బోధన చేయడానికి ఇలాంటి అవకాశాలు లభించకపోయేదని, నేడు ఉన్నత చదువులు చదువుకోవడానికి అనేక అవకాశాలు మెరుగుపడ్డాయని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయ భవనం నూతన హంగులతో నిర్మించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థినీ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అలివేలు, ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది, యువతి, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు,పాల్గొన్నారు.

# పాలెం ప్రాజెక్టు లోకి చేప పిల్లలు విడుదల

ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు చేతుల మీదుగా 100 రాయితీ చేప పిల్లల పంపిణీ..

బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే.

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాత వార్త,** వెంకటాపురం (నూగురు) మండల కేంద్రంలోని రాసపెల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారులతో కలిసి బాలల దినోత్సవంలో పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.రాసపెల్లి గ్రామస్తులు పలు అభివృద్ధి, సంక్షేమ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారఅభివృద్ధి పథకం ద్వారా 100 రాయితీ పై మంజూరయిన చేప పిల్లలు పాలెం ప్రాజెక్టు నందు బొచ్చె, రోహు, బంగారు తీగ సంతతికి చెందిన చేప పిల్లలను స్థానిక శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా పాలెం ప్రాజెక్టులోకి విడుదల చేశారు. ఈకార్యక్రమంలో పిసా మొబలైజర్స్, సొసైటీ సభ్యులు, ప్రజలు,మండల ప్రజా ప్రతి నిధులు, పోలీస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, చిడం మోహన్ రావు, శివ, కర్ల పాటి రవి, మురళి, రైతులు ప్రజలు, మత్స్యకారులు, పాల్గొనడం జరిగింది. మండలంలోని నియోజకవర్గం పరిధిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్లల్లో నివాసం ఉంటున్నా ప్రజలు నిత్యం ఎదుర్కొనే మిషన్ భగీరథ మంచి నీటి సమస్యలపై స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మంచి నీటి సమస్యల విషయంలో ప్రజల కు ఎలాంటి ఇబ్బంది ఎత్తకుండా చూడాలని అధికారులకు తెలిపారు.అనంతరంరాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేలో పాల్గొని దిశా నిర్దేశం చేశారు.



ములుగు వార్త

## 102 అంబులెన్స్ వాహనాన్ని ఢీకొట్టిన ఆటో

*ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాత వార్త,*

వెంకటాపురం(నూగూరు) మండలం కంకల వాగు ప్రాంతంలో 102 అంబులెన్స్ వాహనాన్ని ఆటో ఢీ కొట్టిన సంఘటన జరిగింది. గురువారం ఉదయం వెంకటాపురం మండలం నూగురు సమీపంలో కంకల వాగు వంతెన దాటిన తర్వాత ప్రధాన రహదారిపై ఎదురుగా వస్తున్న 102 అంబులెన్స్ వాహనాన్ని ప్రయాణీకులతో వస్తున్న ఆటో ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ఆటో రోడ్డు కిందికి వెళ్లిపోయింది.ఆటోలో వున్న నలుగురు ప్రయాణీలకు గాయాలయ్యాయి.వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు చికిత్సకు గాయపడ్డ క్షతగాత్రులను తరలించారు.మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు పంపినట్లు చేసినట్లు సమాచారం.ఈ ప్రమాదంపై పూర్తి సమా చారం తెలియాల్సి ఉంది.



## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం

*ములుగు, నవంబర్ 14, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం లో భాగంగా మాధవరావుపల్లి లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతు ఉచిత న్యాయం గురించి, బాల్యవివాహచట్టం గురించి, బాలకార్మికచట్టం గురించి అవగాహన కల్పించి, మన దేశ భవిష్యత్తు బాలల చేతిలోనే ఉందని, బాలలు మంచి మార్గాన్ని ఎంచుకోవాలని, ఇప్పటి నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పరచు కోవాలని, అలాగే ఉచిత న్యాయ సహాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్ 15100 కు కాల్ చెయ్యాలని, చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థుల కు వ్యాస రచన మరియు చిత్రలేకనం పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, మరియు డి. ఎల్. ఎస్. ఎ.సూపరింటెండెంట్ పోరిక రఘురామ్, మరియు సిబ్బంది, పాఠశాల స్పెషల్ ఆఫీసర్. జీవన ప్రియా, టీచర్స్ సరస్వతి, మమత, రాజేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థులచే ఫాన్స్ బహుకరణ

**మంగపేట నవంబర్14, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని కమలాపురం జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాల 199798శీలీద బ్యాచ్ కు చెందిన విద్యార్థులు అరెల్లి మధు, గండి వెంకటేశ్వర్లు,చింతం పాలరాజ్, ఇనుముల జనార్దన్,అల్లం అనురాధ, గుర్రా శ్రీనివాస్ కలిసి పాఠశాలకు 6ఫ్యాన్లు బహుకరించారు..ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఉప్పతల ప్రసాద్ మాట్లాడుతూ తాము చదివిన పాఠశాల ను గుర్తుంచుకొని సహకరించడం చాలా సంతోషం అన్నారు.. అనంతరం వారికి పాఠశాల ఉపాధ్యాయులు శాలువాల తో సన్మానము చేశారు.ఈ కార్యకమం లో పూర్వ విద్యార్థులు అరెల్లి మధు, గండి వెంకటేశ్వర్లు, చింతం పాలరాజ్ ఇనుముల జనార్దన్ అల్లం అనురాధ గుర్రా శ్రీనివాస్ పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు సునీత రాజేశ్వరరావ్ లావణ్య నాగలక్ష్మి వేణుమాధవ్ రెడ్డి నాగమ్మ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతిభ వంతులుగా మారి దేశానికి ఆదర్శం కావాలి

**గ్రామ స్వరాజ్యం వచ్చేది విద్యార్థులతోనే**

**సామాజిక పరిజ్ఞానం పెంచుకొని గ్రామస్తులకు అవగాహన పెంచాలి**

**జనరల్ నాలెడ్జ్ పుస్తకాలే విద్యార్థుల మేథస్సుకు పదును**

**ఇందిరానగరం హైస్కూల్ విద్యార్థులకు అవగాహన**

**తాడ్వాయి,నవంబర్ 14, ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రతిభావంతులుగా ఎదిగి దేశానికి ఆదర్శం కావాలని తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలం లోని ఇందిరానగరం హైస్కూల్‌ను సందర్శించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు జికె పుస్తకాలను పంపిణీ చేసి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానం, విజ్ఞత, ప్రతిభ, తెలివితేటలుగల విద్యార్థులు ఎదిగి గ్రామాలకు ఆదర్శంగా నిలిస్తేనే గ్రామ స్వరాజ్యం వస్తుంది. మంచి మార్గాలను ఎంచుకొని దేశ ప్రతిభను చాటే విధంగా ఉన్నట్లయితే ఓ జిల్లాకు లేదా ఒక రాష్ట్రానికో దిక్సూచిగా వస్తే గ్రామాలు బాగు పడతాయి. జిల్లాలకు మంచి పేరు వస్తుంది. అదే విధంగా రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు వస్తాయి. సామాజిక పరిజ్ఞానం పెంచుకొని గ్రామస్తులకు అవగాహన కల్పించాలి. జనరల్ నాలెడ్జ్ పుస్తకాలే విద్యార్థుల మేథస్సుకు పదునుగా నిలుస్తాయి. గడిచిన కాలంలో కేవలం ప్రభుత్వం పంపిణీ చేసే పుస్తకాలే చదివి పరీక్షలు రాసేవారు. జనరల్ నాలెడ్జ్ లేక చాలా మంది ఉన్నత చదువులకు వెళ్లలేక పోయారు. కుటుంబా లలో ఆర్థికంగా లేకనో, అవగాహన లేకనో పిల్లలు ఎదగలేక పోయారని అన్నారు. అందుకోసమేజనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదవాలనేది.




ప్రతి విషయం, ప్రతిరంగంలో గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు ప్రతిభను పెంచే పరిజ్ఞానం పుస్తకాల్లో ఉంటుంది. ప ట్టణాల్లో వున్న విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలను చదువుతారు. ఈ మండలం లోని విద్యార్థులు మట్టిలో మాణిక్యాలుగా ఎదుగుతున్నారు. తెలివితేటలు బాగా ఉన్నాయి. జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదివితే ఇంకా పై స్థాయిలో ఆదర్శంగా నిలుస్తారు. మిమ్ములిని చూసి మిగతా వారు కూడా ప్రశాంత జీవనానికి పునాదిగా నిలుస్తారు. అప్పుడే చిన్న చిన్న నేరాలు కనుమరుగవుతాయి. విద్యార్థులను చూసి గ్రామస్థాయి నడవడిక మారు తుంది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గొంది రవీందర్, కానిస్టేబుల్స్ సాంబయ్య, వేణు కుమార్, వెంకట్, ఇందిరానగరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో రేగా కేశవరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

# ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

**భూమిపూజ మహోత్సవంలో లక్ష్మణ్‌బాబు**



**ఏటూరునాగారం, నవంబర్ 14, ప్రభాతవార్త:** ఏటూరునాగారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు హనుమాన్ గుడి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న అభయాంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్టకు భూమి పూజా మహోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సూర్యనారాయణ శర్మ బృంధంచే ఉదయం 630 నిమిషాలకు ప్రత్యేక పూజ నిర్వహించి వేధ మంత్రోశ్చరణల నడుమ అంగరంగ వైభవంగా భూమి పూజా మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. జై హనుమాన్, జై శ్రీరామ్ అనే నామస్మరణలతో ఈ ప్రాంతమంతా మారు మ్రోగింది. అనంతరం లక్ష్మీ నర్సింహరావు (లక్ష్మణ్‌బాబు) మాట్లాడుతూ అభయాంజనేయస్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో 45 అడుగుడుల ఎత్తుతో అభయాంజనేయస్వామివారి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ బృహోత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని, కోరారు. పార్టీలకు అతీయుతంగా చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్ బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు అశోక్ గౌడ్, తాడూరి రఘు, గడదాసు సునీల్ కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, నూక ప్రభాకర్, పెండ్యాల ప్రభాకర్, కుమ్మరి చంద్రబాబు, మాజీ ఎంపిపి అంతటి విజయ నాగరాజు, భూక్యా జంపన్న, వలిబాబా, అలువాల శ్రీనివాస్, మడుగూరి ప్రసాద్, బచ్చు సత్యనారాయణ, వెలగందుల మాధవ్, గంజి స్వామి, పోగుల లక్ష్మీనారాయణ, దడిగెల సమ్మయ్య,గండేపల్లి నర్సయ్య, జాడి భోజారావు, కిరణ్, చిన్ని కృష్ణ, కాత యాదగిరి, ఈసం నర్సయ్య గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమవుతున్న అటవీశాఖ భవనాలు...?

**లక్షలు పెట్టి నిర్మించి లక్షణంగా వదిలేశారు**

**భవనాలు, భూముల వైపు కన్నెత్తి చూడని అధికారులు**

**ప్రతి గ్రామంలో చౌకిదార్ నివాసానికి భవనం నిర్మించారు**

**పై అధికారులైనా పట్టించుకోకపోవడం నిర్లక్ష్యమే**

**తాడ్వాయి,నవంబర్ 14, ప్రభాతవార్త:** గ్రామాల్లో చౌకిదారులు ఉండేందుకు ప్రభుత్వం భవనాలు నిర్మించింది. కానీ ప్రస్తుతం ఆ భవనాల్లో ఎవరూ లేక పోవడం తో శిథిలావస్థకు చేరి అన్యాక్రాంతమవుతున్నాయి. మండలం పరిధిలోని నాలుగు గ్రామాల్లో చౌకిదారులు ఉండేందుకు భవనాలు నిర్మించారు. ప్రజలతో కలిసి మెలసి ఉండి అడవులను కాపాడాలని సూచించారు. కొంత కాలం వరకు చౌకిదారులు గ్రామాల్లో వారు నిర్మించిన భవనాల్లోనే ఉండేవారు. ఆ తరువాత ప్రతి విషయానికి మండల కేంద్రానికి వెళ్ళాల్సి వచ్చేది. ఇదంతా క్రమంగా కూడుకున్నదని భావించిన చౌకిదారులు మండల కేంద్రంలోనే ఉంటున్నారు. విధుల నిర్వహణలో భాగంగా వచ్చి వెళ్తున్నారు. ఈ క్రమంలోనే గ్రామాల్లో నిర్మించిన భవనాలను పట్టించు కోకండా వదిలేశారు. భవనాల్లో ఆలనా, పాలనా లేక పోవడంతో శిథిలావస్థకు వచ్చాయి. గ్రామ స్థాయిలో విధులు నిర్వహించి చౌకిదారులు వాటి విషయాన్ని మరిచిపోయారు. రేంజర్లు అయితే చూద్దామనే ధోరణిలో ఉన్నారు. కాటాపురం, బీరెల్లి, తాడ్వాయి, మేడారం, నార్లాపురం, లింగాల, గ్రామాలలో ఈ భవనాలు ఉన్నట్లు తెలిసింది. లక్షలతో నిర్మించి లక్షణంగా



వదిలేశారు. పై అధికారులు కూడా దృష్టి పెట్టి చూసిన దాఖలాల్లేవు. నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. భవనాలు కూలిపోతున్నాయి. స్థలాలు అక్రమణకు గురవుతున్నాయి. మండల కేంద్రంలో 4 భవనాలు చెట్లమొలిచి కనిపించకుండా ఉన్నాయి. ఈ పిచ్చి చెట్లను తొలగించినట్లయితే భవనాలు ఉపయోగంలోకి వస్తాయి. మండల స్థాయి అధికారులే పట్టించుకోవడం లేదేంటే ఇంకెవరు పట్టించుకుంటారని ప్రశ్నిస్తున్నారు. గ్రామాలలో ఉన్న భవనాలను గాలికి వదిలేశారనే విమర్శలు వస్తున్నాయి. అటవీశాఖ పై అధికారులు మీటింగ్ నిర్వహిస్తే క్రింది స్థాయి సిబ్బంది హాజరు కావడం, భవనాలు లేక ఆఫీసుల ఎదుట నిలబడి ఉండాల్సి వస్తుంది. భవనాలను ఉపయోగంలోకి వస్తే మీటింగ్‌లకు హాజరయ్యే సిబ్బంది వీటిలో విశ్రాంతి తీసుకునే అవకాశాలున్నాయి.

# వికారాబాద్ కలెక్టర్ పై దాడి హేయమైన చర్య

**నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన రెవెన్యూ అధికారులు,సిబ్బంది**



**ఏటూరునాగారం, నవంబర్ 14, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి హేయమైన చర్య అని అందుకు గురువారం నిరసనగా ఏటూర్ నాగారం మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గుర్రం జగదీశ్వర్, సర్వేయర్ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ధనలక్ష్మీ, జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్, నాగేశ్వరరావు, నర్సింగరావు, గోగు విజయలక్ష్మీ, వెంకట నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**10వ జోనల్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ కు హాజరు జిల్లా ఎస్పీ శబరీష్ ఐపిఎస్**

**తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ జోన్ 1 నుండి 5 జిల్లాల క్రీడాకారులు**


**1000 మందికి పైగా హాజరు.**

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ సందర్భంగా కాళేశ్వరం జోన్ కు సంబంధించి 10వ జోనల్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ 11112024 నుండి 14112024 వరకు ములుగు జిల్లా జాకారం నందు గల సోషల్ వెల్ఫేర్ స్కూల్లో నిర్వహించారు. ఈ ముగింపు వేడుకకు పాఠశాల యాజమాన్యం కోరిక మేరకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపిఎస్ హాజరయ్యారు.కాగా ఈ క్రీడలలో ఆసిఫాబాద్, మంచిర్యాల్, పెద్దపల్లి, భూపాలపల్లి ,ములుగు కు సంబం ధించిన క్రీడాకారులు పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ, కొకో, బాల్ బ్యాట్మెంటన్ అథ్లెటిక్స్ వంటి క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్క ృతిక కార్యక్రమాలతో జిల్లా ఎస్పీ కి క్రీడాకారులైన విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.ముందుగా రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి గౌరవ వందనం సమర్పించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ములుగు జిల్లా ఎస్పీ విద్యార్థులైన క్రీడాకారులతో మాట్లాడుతూ...క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా కెరియర్ గా కూడా ఎంచుకోవచ్చునని క్రీడలలో ఎలాగైతే జట్టు గెలుపు కోసం సభ్యులందరూ కలిసి ఆడుతారో సమాజ జీవితంలో కూడా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా సమాజా నిర్మాణంలో పాలుపంచుకోవాలని,విద్యార్థి దశలో చెడు విషయాలు తొందరగా ఆకర్షిస్తాయని వాటికి లొంగకుండా మంచి మార్గంలో నడిచి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని,చదువు క్రీడలు రెండు విద్యార్థి దశలో కీలక పాత్ర పోషిస్తాయని ఆ రెండిటిని సమతుల్యంగా చూస్తూ ఉన్నతమైన భవిష్యత్తుకై లక్ష్యాన్ని పెట్టుకుని దాన్ని సాధించడానికి అహర్నిశలు కృషి చేయాలని ఎస్పీ తెలియచేసారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులలో చాలా నైపుణ్యం ఉంటుందని వారు ఏ మాత్రం ఎవరికి తీసిపోరని... తాను గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన వాడినని, తాను ఈ స్థానంలో నిలబడడానికి విద్యార్థి దశ నుండి ఐపీఎస్ వరకు చాలామంది గురువుల ప్రోత్సాహం ఉందని,ప్రతి ఒక్కరూ వారి గురువులను గౌరవిస్తూ, వారు నేర్పిన పాటల ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి రావాలని ఆశిస్తున్నానని తెలియ జేశారు.ఈ క్రీడలలో ఆల్ రౌండ్ పర్ఫార్మెన్స్ ట్రోఫీని జాకారం స్కూల్ విద్యార్థులకు ఎస్పీ అందజేశారు.ఈ కార్యక్రమంలో జోనల్ అధికారి అరుణ కుమారి, డిసిఓ శ్రీనివాసరావు,బిక్షపతి, జోనల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, 11 పాఠశాలల స్కూల్ ప్రిన్సిపల్స్, పిఈటీ లు పాల్గొన్నారు.



# గంగారంలో ప్రత్యేక వైద్య శిబిరం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్




గంగారాం, నవంబర్ 14 ప్రభాతవార్త : గంగారాం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష, గంగారం, కోమట్ల గూడెం ప్రజలందరికీ వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో, గుండెకు సంబంధించిన డాక్టర్ అశోక్ కుమారును పిలిపించి, గుండెకి సంబంధించిన వ్యాధులను పరీక్షించి, ఈసీజీ కూడా తీయడం జరిగింది, అంతేకాకుండా ఈరోజు ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని మారుతున్న జీవనశైలి విధానం ద్వారా ప్రజలలో డయాబెటిస్ వ్యాధి ప్రబలుతుందని దీనికి ముఖ్యంగా మానసిక సమస్యలను దరి చేయనీయకుండా, ప్రతిరోజు నడక యోగ మెడిటేషన్ వంటివి చేయడం ద్వారా డయాబెటిస్ వ్యాధినారికట్టవచ్చునని, సరియైన సమయాలలో భుజించాలని ఆయన పేర్కొన్నారు. హైపర్ టెన్షన్తో బాధపడుతున్న అందర్నీ కూడా పరీక్షించడం జరిగింది. ముఖ్యంగా 30 సంవత్సరాల పైబడిన వారందరు, బీపీ షుగర్ క్యాన్సర్, వ్యాధులను స్క్రీనింగ్ చేయాలని, మందులు త్వరగా వాడినచో గుండె సర్జరీలు కాకుండా కాపాడుకోవచ్చు అని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, జాతీయ కీటక జనిత వ్యాధుల కార్యక్రమం, క్షయ వ్యాధి నియంత్రణ, లెప్రసీ, హెచ్ఐవి ఎయిడ్స్, ,మెటర్నల్ చైల్డ్ హెల్త్, ముందంజలో వచ్చేలాగా కృషి చేయాలని,సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయాలని, 12 వారాలలో గర్భిణీ స్త్రీల నమోదు చేయాలని, మొదటి రెండు పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిచే, మూడు నాలుగు పరీక్షలు జిల్లాలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో చేయించాలని, గర్భిణీ స్త్రీల రవాణా కోసం 102 వాహనాన్ని ఉపయోగించుకోవాలని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో స్త్రీ వైద్య నిపుణులు ఉండటం వలన వారిచే పరీక్ష చేయించుకోవచ్చు అని, ల్యాబ్ సంబంధించిన పరీక్షలు అన్నీ కూడా ఆరోగ్య కేంద్రం నుండి జిల్లా టీహబ్ పంపించబడునని, పేర్కొనడం జరిగింది. క్షయ వ్యాధి రెండు వారాల పైబడి దగ్గు ఉన్నచో తేమడ పరీక్ష చేయించుకోవాలని, క్షయ వ్యాధిగ్రస్తులు ఆరు నెలల మందులు వాడినచో నయమవునని పేర్కొనడం జరిగింది. ఈ శిబిరంలో 28 ఈకో గుండె సంబంధించిన పరీక్షలు, డాక్టర్ అశోక్ కుమార్ కార్డియాలజిస్ట్ చే పరీక్షలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా చలికాలంలో శ్వాసకోశ సంబంధించిన వ్యాధులు రావచ్చునని, వయోవృద్ధులు, చలిలో తిరగకూడదని, స్వెటర్స్ వేసుకోవాలని, ఎప్పుడు వెచ్చగా ఉండేలాగా ఉండాలని కోరడం జరిగింది. వ్యాధి నిరోధక టీకాలను, 100 అయ్యేలాగా, పుట్టిన దగ్గర నుండి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ టీకాలు వేయించాలని, జిల్లాలో ముందంజలో ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ సారంగం, వైద్యాధికారులు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ నాగేశ్వరరావు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ మురళీధర్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, సూపర్వైజర్ రత్న వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కాజీపేట ఫాతిమా బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ డా.కడియం కావ్య



ప్రభాతవార్త, సుబేదారి: వేగంగా నిర్మాణ పనులుమార్చి నెలలో కాజీపేట బ్రిడ్జి నిర్మాణం పూర్తి వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవతో త్వరలోనే నగర రూపురేఖలు మారనున్నాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులతో కలిసి బ్రిడ్జి నిర్మాణం కోసం వచ్చిన మెటీరియల్ ను పరిశీలించారు. అనంతరం అధికారులతో కలిసి బ్రిడ్జి స్లాబ్ నమూనా, రైల్వేట్రాక్ పై నిర్మించే పనులను మ్యాపింగ్ ద్వారా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ....ఎన్నో ఏళ్ల కళగా ఉన్న కాజీపేట బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయని, మార్చి నెలలో బ్రిడ్జి అందుబాటులో వస్తుందని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గార్ల కృషితో నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. బ్రిడ్జి నిర్మాణం మెటీరియల్ చతీస్గఢ్ రాష్ట్రం నుండి తీసుకురావడం జరిగిందన్నారు. వారం రోజుల్లో పూర్తి మెటీరియల్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ నెల 21 వ తేదీన రైల్వే జీఎం గారిని కలిసి పెండింగ్ లో ఉన్న రైల్వే సమస్యలతో పాటు కాజీపేట రైల్వే బస్టాండ్ ఏర్పటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల నిర్వహణలో విద్యాశాఖ విఫలం

## హైస్కూల్‌ను సందర్శించిన జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు

## సమస్యలను అడిగి తెలుసుకున్న హుసేన్‌నాయక్

## బాలల దినోత్సవంలో నెహ్రూకు నివాళి



గూడూరు, నవంబర్ 14, ప్రభాతవార్త గూడూరులోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ గురువారం సందర్శించారు. తన స్వంత మండలంలో తాను చదువుకున్న పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా గూడూరుకు విచ్చేసిన హుసేన్‌నాయక్ నేరుగా హైస్కూల్‌కు వెళ్లారు. అక్కడ హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశమై పాఠశాల నిర్వహణ, సమస్యల గురించి సమీక్షించారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులు కొన్ని పూర్తి కాగా మరికొన్ని పూర్తి కాలేదని, పూర్తయిన పనులకు బిల్లులు రాలేదన్న నెపంతో వాటిని నిర్మాణ బాధ్యులు ఇంకా పాఠశాలకు హ్యాండోవర్ చేయలేదని ఉపాధ్యాయులు తెలిపారు. అదేవిధంగా కొన్ని తరగతి గదుల పైపెచ్చులు ఊడి పడుతున్నాయని చెప్పడంతో హుసేన్‌నాయక్ స్వయంగా ఆ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా హుసేన్‌నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి గురించి ఇంతకాలం అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థుల మాట అటుంచితే కనీసం ఉపాధ్యాయులకు కూడా టాయిలెట్స్ లేని పరిస్థితి ఉందన్నారు. పాఠశాలలో కనీస అవసరాల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. లక్షల్లో వేతనాలు ఇస్తూ పాఠశాలలో కనీస అవసరాలపై దృష్టి పెట్టకపోవడం విచారకరమన్నారు. జిల్లా అధికారులు ఇక్కడి పరిస్థితులు చూస్తూ కూడా ఏమీ పట్టించుకోవడం లేదన్నదని అవగతమవుతున్నదన్నారు. ప్రభుత్వ విద్య పట్ల పాలకుల నిర్లక్ష్యం స్పష్టమవుతున్నదన్నారు. కంప్యూటర్, సైన్స్ ల్యాబులు, గ్రంథాలయాల ఏర్పాటు అవసరముందన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణ పరిస్థితి పట్ల ఆయన అసంతృప్తిని వ్యక్తం చేసారు. స్వీపర్లు, స్కావెంజర్ల ఏర్పాటు కూడా లేకుండా ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొని ఉన్న సమస్యలపై రాష్ట్ర విద్యాశాఖ పట్టింపులేని తీరు తెలుస్తున్నదని, తన దృష్టికి వచ్చిన సమస్యల విషయంలో ఎస్టీ కమీషన్ ద్వారా రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ అధికారులకు నోటీసులు జారీ అవుతాయన్నారు. విద్యా వ్యవస్థ మారితేనే దేశ పురోభివృద్ధి సాధ్యమన్నారు. పాఠశాల సందర్శనలో భాగంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హుసేన్‌నాయక్ పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్వేత, ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, ఎటిడిఓ భాస్కర్, పాఠశాల హెచ్ఎం సదాశివ, ఉపాధ్యాయులు, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పెంబర్తి లో ఇంటి ఇంటి సర్వే ను సందర్శించిన హసన్ పర్తి ఎంపిడిఓ జె ప్రవీణ్ కుమార్




హసన్ పర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే, చేస్తున్న సర్వే ను ఈ రోజు పెంబర్తి గ్రామంలో అకస్మాత్తుగా హసన్ పర్తి ఎంపిడిఓ జె ప్రవీణ్ కుమార్ గారు సందర్శించారు, పంచాయతీ కార్యదర్శి పరకాల హేమలత, ఎన్యుమరేటర్ చాతల్ల సదానందం ఇంటి ఇంటి కి వెళ్ళి వారి వివరాలు తెలుసుకొని, సర్వే చేయడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపాడు.

# గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది

## వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నడికూడ,ప్రభాతవార్త: గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హన్మకొండ జిల్లా నడికూడ మండలం కేంద్రంతో పాటు నార్లాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. అధికారులు డీఆర్‌డిఎ నధీర్, డిపిఎమ్ ప్రకాశ్, ఆర్డీఓ నారాయణ, ఎమ్మార్వో నాగరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏఓ జైసింగ్, ఏపిఎమ్ రమాదేవి, సీసీ కుమారస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన వరిదాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఏ గ్రేడ్‌కు క్వింటాకు 2320, కామన్ రకానికి 2300 ధర చెల్లిస్తుందన్నారు. సన్న రకం దాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్టు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17 శాతం మాయిచర్ ఉండాలన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే సన్నరకానికి బోనస్ లభిస్తుందని తెలిపారు. రైస్ మిల్లుల్లో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయం అవగాహన కల్పించాలని సూచించారు. నిబందన ప్రకారం తేమ శాతం వచ్చిన దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని లారీలలో మిల్లులకు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాజిరెడ్డి కొనుగోలు కేంద్రం కమిటి సభ్యులు స్రవంతి, లక్ష్మి, పవిత్ర, శైలు, కావ్య, స్వరూప, ఉమ, సౌందర్య, శోభ, చంద్రకళ, రేణుక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు



ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్: వరంగల్ నగరంలోని దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ ఆరోగ్య లక్ష్యాన్ని సాధించాలని ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. అనంతరం రికార్డులను రిపోర్టులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు అందుతున్న సేవలు వాటి వివరాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి భరత్ కుమార్ అధికారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దేశాయిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ భరత్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్ సూపర్వైజర్ జన్ను కర్నేల్ ఫార్మసిస్ట్ సంఘ అనిల్ కుమార్ ల్యాబ్ టెక్నీషియన్ రజియా డిఇఓ స్వర్ణలత, కుమారస్వామి, బుచ్చయ్య, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పిల్లోనిలో ఒక ప్రతిభ వంతుడు ఉన్నాడు గుర్తించి ప్రోత్సహించాలి..

## విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దు..

## బాలల దినోత్సవంన కార్మెల్ పాఠశాల విద్యార్థులచే మంచి ప్రోగ్రాం .యాజమాన్యానికి కృతజ్ఞతలు

## సిఐ పులి రమేష్, ఎస్సై గోదారి రాజ్ కుమార్

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:
మండల కేంద్రములో స్థానిక కార్మెల్ కాన్వెంట్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ వేషాధారణంగా పాఠశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు డ్రగ్స్ విషయంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్కిల్ ఇనస్పెక్టర్ పులి రమేష్ ఎస్సై గోదారి రాజ్ కుమార్ వారినీ ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు అధ్యాపకులు ఏర్పాటు చేసిన ప్రోగ్రాం చాల ఆనందదాయకమని అన్నారు డ్రగ్స్ మహమ్మారి పిల్లలు వేషాధారణలో వేయగా తల్లిదండ్రులు గ్రామస్తులు తిలకించి ఆనందం వ్యక్తం చేశారు బాలల దినోత్సవం పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించి.

మత్తు పదార్థాలతో వచ్చే అనర్థాలపై విద్యార్థులు ఆలోచింపజేసేలా వేషధారణతో ప్రదర్శన ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే కులవృత్తులు ఇతర జాతీయ నాయకుల వేషధారణతో విద్యార్థిని విద్యార్థులకు వేసిన వేషధారణలో ఆకర్షింప చేశారు పలువురు విద్యార్థినులు నల్ల రంగు దుస్తులతో హిరయిన్ కొకైన్ డ్రగ్స్ ఖి మహమ్మారి భూతలతో కళ్ళకు అద్దం పట్టే విధంగా ప్రదర్శించారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై విద్యార్థుల నాటకం ఆలోచింప చేసినారు డ్రగ్స్ తో యువ సంపదకు ముప్పు.. సిఐ పులి రమేష్ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో వారి ఆధ్వర్యంలో మాట్లాడారు డ్రగ్స్ విషయంపై తల్లిదండ్రులు గురువులు పోలీసు యంత్రాంగం విద్యార్థుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అలాగే తల్లితండ్రులు పిల్లల పట్ల అబ్జర్వేషన్ లో ఉండాలని పాఠశాలలో అధ్యాపకులు సైకాలజీ విధానాన్ని పసికట్టాలని అన్నారు అనవసరమైన వాటిని.

తీసుకుంటే అవి అవసరంగా మారుతాయని అన్నారు. డ్రగ్స్ సమాజానికి పట్టిన చీడ పురుగు అని ఆదిలోనే త్రుంచి వేయాలని అన్నారు వాటిని నిర్మూలించాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. మత్తుకు బానిసై ఎంతోమంది యువత, విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా అన్నారు . కొందరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ జాన్ పాల్ రెడ్డి, కార్మెల్ స్కూల్ ప్రిన్సిపాల్ లెస్సెల్, సిస్టర్ వినీత, సిస్టర్ గ్రేస్ మరియా, అర్చన, జైరాజ్, ఉపాధ్యాయినిఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ విఠల్, బక్కయ్య, సారంగపాణి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ మహిళా సభ్యురాలు లొంగుబాటు..




హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :
నిషేదిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు, దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ ,సౌత్ సబ్ జోనల్ బ్యూరోగా పనిచేస్తున్న కొడి మంజుల (46) ఆలియాస్ నిర్మల వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట గురువారం లొంగిపోయారు. ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తూ వరంగల్ జిల్లా, ఖానాపూర్ మండలం, బుధరావుపేట గ్రామానికి చెందిన కొడి మంజుల ఆలియాస్ నిర్మల తన తండ్రి అప్పటి పీపుల్స్ వార్ దళానికి సానుభూతిపరుడిగా పనిచేయడంతో పాటు, అన్నయ్య కొడి కుమార స్వామి ఆలియస్ ఆనంద్, దగ్గర బంధువు కొడి వెంకన్న ఆలియాస్ గొపన్న నర్సంపేట దళ కమాండర్గా పనిచేసి ఇరువురు ఎదురుకాల్పుల్లో మరణించారు. వీరి మరణంతో పాటు, పీపుల్స్ వార్ గ్రూప్ సిద్దాంతాలకు ప్రభావితమైన కొడి మంజుల పదవ తరగతిలోనే తన చదువును మధ్యలోనే నిలిపివేసి 1994 సంవత్సరం, జనవరి నెలలో సిపిఐ (ఎం.ఎల్) పీపుల్స్ వార్ గ్రూప్, నర్సంపేట దళంలో చేరి ఆజ్ఞాతంలోకి వెళ్ళింది.

అప్పటి నుండి కొడి మంజుల 1996 సంవత్సరంలో చేర్యాల దళం పనిచేగా, 1999 సంవత్సరంలో నర్సంపేట దళ కమాండర్ పెరం బుచ్చయ్య అలియాస్ సురేందర్ను వివాహం చేసుకుంది. ఇదే సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్గా బాధ్యతలు చేపట్టడంతో పాటు, కొడి మంజుల భర్త సురెందర్ 2000 సంవత్సరంలో పోలీసుల ఏదుట లొంగిపోయినాడు. కొడి మంజుల 2001 సంవత్సరంలో మాచర్ల ఏసోబు ఆలియాస్ జగన్ సారధ్యంలో ప్రెస్ టీం ప్రొటెక్షన్ ప్లాటూన్లో ఒక సంవత్సర కాలం పనిచేసి 2002 సంవత్సరంలో మహదేవపూర్ డిప్యూటీ దళ కమాండర్గా పనిచేసిన ఇదే సంవత్సరంలో డివిజినల్ కమిటీ మెంబర్ కుకటి వెంకటి ఆలియాస్ రమేష్తో వివాహమయింది. వైద్య చికిత్స కొసం మరో దళ సభ్యురాలితో కల్సి భూపాల్పల్లి ప్రాంతానికి వచ్చిన కొడి మంజులను భూపాల్పల్లి పోలీసులు 2002, డిసెంబర్ 24వ తేదిన అరెస్టు చేసి జైలు తరలించారు. 2004 జైలు నుండి విడుదలైన కొడి మంజుల మరో మారు తిరిగి పీపుల్స్ వార్ గ్రూప్తో సంబంధాలు కొనసాగిస్తూ ఆజ్ఞాతంలోకి వెళ్ళి మహదేవపూర్ దళ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టింది. 2005లో మహదేవపూర్, చేర్యాల, మహరాష్ట్ర సిరోంచ డిప్యూటీ కమాండర్గా పనిచేసింది. 2007లో మణుగూరు దళకమాండర్గా పనిచేస్తున్న కొడి మంజుల మావోయిస్టు పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ పరిధిలో ఏరియా కార్యదర్శి, వైద్య బృందానికి బాధ్యురాలిగా 2011 వరకు పనిచేసింది. 2012 దర్భా డివిజనల్ కమిటీ సభ్యురాలిగా పనిచేసి,మరోమారు పార్టీ అధిస్టానం ఆదేశాల మేరకు 2017లో బస్తార్ డివిజనల్ కమిటీ సభ్యురాలిగా బదిలీ చేయడంతో పాటు, మొబైల్ పొలిటికల్ స్కూల్ బాద్యురాలిగా పనిచేసి. 2022లో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా కొడిమంజుల బాధ్యతలు చేపట్టింది.

### కొడి మంజుల పాల్పడిన నేరాలు:

కొడిమంజల తెలంగాణ, ఛత్తీస్గడ్ ప్రాంతాల్లో పాల్పడిన నేరాల్లో నిందితురాలు. ఇందులో ప్రధానంగా 2013 సంవత్సరంలో దర్భా డివిజన్ పరిధిలోని జీరంఘాటి ప్రాంతంలో పోలీసులపై మావోయిస్టులతో కల్సి చేసిన దాడి చేసి 27 మంది పోలీసులను హత్య చేసిన సంఘటనతో పాటు, చిట్యాల నర్సంపేట, ఏటూరునాగారం, నెక్కొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో కొడి మంజుల నిందితురాలు. 2021 సంవత్సరంలో కొవిడ్కు గురైవ్వడంతో పాటు, పలు ఆరోగ్య సమస్యలు కారణంగా ఉద్యమంలో పాల్గోడంలోశరీరం సహకరించకపొవడం. అలాగే తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పురావాస పథకాల ద్వారా ప్రశాంతవంతమైన వాతావరణంలో తన కుటుంబ సభ్యులతో జీవించే కారణంగా కొడిమంజుల లొంగిపోతున్నట్లుగా పోలీస్ కమిషనర్ ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన 20లక్షల రూపాయల రివార్డు చెక్కును పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన కొడిమంజులకు అందజేసారు.




# గ్రూప్3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్( టీఎస్పీఎస్సీ) ఆధ్వర్యంలో నవంబర్ 17, 18 తేదీలలో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారద అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ పరిధిలో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు రీజినల్ కోఆర్డినేటర్ చంద్ర మోళి ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, అబ్జర్లు కు పిపిటి ద్వారా శిక్షణ తోపాటు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శారద మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్షను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించుటకు అందరూ కోఆర్డినేషన్ తో పని చేయాలని, పరీక్ష నిర్వహణ కు సంబంధిత శాఖ అధికారులకు టీపీఎస్సీ నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించడమైనది. ప్రతి పరీక్ష కేంద్రంలో నిరంతరం కరెంట్, నీటి వసతి, అదెలా చూడాలని, విద్యార్థులు సెల్ ఫోన్లు, బ్యాగులు పెట్టుకోవడానికి ఒక ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కు హాజరయ్యే అభ్యర్థులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. నవంబర్ 17 ,18 తేదీలలో పరీక్షను ఉదయం 10:00 నుండి మధ్యహ్నాం 12:30 వరకు, మధ్యాహ్నాం 3.00 గంటల నుండి 5.30 వరకు పరీక్ష నిర్వహించ బడుతుందని మధ్యాహ్నాం నిర్వహించే పరీక్ష సాయంత్రం 5:30 వరకు ఉంటుందని, అందుకు ప్రతి పరీక్ష కేంద్రాలలో లైటింగ్ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కావలసిన ఏర్పాట్లను చీఫ్ సూపర్డెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు, పరీక్ష రాసే అభ్యర్థులు ఒక రోజు ముందుగా పరీక్ష కేంద్రాన్ని చూసుకోవాలని ప్రతి అభ్యర్థి 8 గంటల కల్లా పరీక్ష కేంద్రం చేరుకోవాలని, ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బస్సులను ఆయా రూట్లలో ప్రత్యేకించి పరీక్ష రాసే అభ్యర్థుల కోసం ఆర్టీసీ బస్సులను సెంటర్ కు చేరే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్,అదనపు కలెక్టర్ ఇంచార్జ్ విజయలక్ష్మి, డిసిపి ( అడ్మిన్) రవి, ఏసిపి వరంగల్ నందిరామ్ నాయక్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ కే విశ్వ ప్రసాద్ , సంబంధిత శాఖ అధికారుల పాల్గొన్నారు.

# దేవస్థాన భూములు కబ్జా కాకుండా కాపాడాలి

హసన్ పర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త. ఎర్రగట్టు దేవస్థానం భూములను కబ్జా కాకుండా, కబ్జాదారుల నుండి అధికారులు కాపాడాలని, దేవస్థాన అభివృద్ధి కమిటీ, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉమ్మడిగా కోరుతున్నారు. గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ లో కొంతమంది భూకబ్జా దార్ల నుండి ఈరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణంలో ఉన్నటువంటి భూములను కొందరు భూకబ్జాదారులు వాటిపై నకిలీ పత్రాలు సృష్టించి నిర్మాణం జరుగుతుండగా ఇవి దేవస్థాన భూములు అని నిలదీసి వారితో వాదించి అక్కడ నిర్మాణ పనులు ఆపిన హసన్ పర్తి కాంగ్రెస్ నాయకులు. స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ చూపి దేవస్థాన భూములకు హద్దులు నిర్ణయించాలని వెంకటేశ్వర స్వామి భక్తులు కోరుకుంటున్నారు. ఇప్పటికే చాలావరకు దేవస్థాన భూములు, కోనేరు కబ్జా కోరల్లో చిక్కుకొని ఉందని, సత్వరమే వాటిని కబ్జాకోరాల నుంచి కాపాడి, భక్తుల సౌకర్యార్థం ఉంచాలని వారు కోరుతున్నారు. కబ్జాదారులను అడ్డుకున్న వారిలో దేవస్థాన కమిటీ సభ్యులు వెంకటస్వామి, పృథ్వి రాజు, నరసింహారాములు, జన్ను రవీందర్, కనపర్తి కిరణ్, రవి ప్రసాద్, పోతరాజు ప్రభాకర్, తదితరులు ఉన్నారు.



# గ్రూప్-3 పరీక్ష నిర్వహణపై సమీక్ష

– అధికారులు సమన్వయంతో పనిచేయాలి

– జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జిల్లాలో గ్రూప్–3 పరీక్ష నిర్వహణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. గురువారం జిల్లాలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా గ్రూప్–3 పరీక్ష నఇర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్‌లు, అబ్జర్వర్‌లు, రూట్ అధికారులు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 17, 18తేదీల్లో గ్రూప్–3 పరీక్ష జరగనున్నందున జిల్లాలో మొత్తం 5446మంది అభ్యర్థులు 16పరీక్షా కేంద్రాల్లో పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్షా సమయానికి 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి మౌళిక వసతులు కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, వందశాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదశించారు. ఆర్‌టీసీ బసుసలు సరిపడా అందుబాటులో ఉంచాలని, పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్షా హాల్‌లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్‌షీట్‌పై ఇన్విజిలేటర్‌లు పరీక్షార్తులకు అవగాహన కల్పించాలన్నారు. పరీక్ష



పేపర్లు, ఓఎంఆర్ షీట్‌లను పకడ్బందీగా తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్‌తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించానలి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలని, ఇన్వి జిలేటర్‌లతో సమావేశాలను ఏర్పాటు చేయాలని, సెంటర్‌లలో సీసీకెమెరాల పనితీరును సరిచూసుకోవాలని, అభ్యర్థులు హాల్‌టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడీ కార్డును సరిగా చూడాలని, నిర్దేశించిన రూట్‌లలో మాత్రమే ప్రశ్నపత్రాలను, ఓఎంఆర్ పత్రాలను తీసుకొని వెళ్లాలని, పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, రూట్ అధికారులు, అబ్జర్వర్లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.

**– అభ్యర్థులకు సూచనలు..:**

పరీక్షార్థులు హాల్‌టికెట్‌ను ఏ4 సైజ్ పేపర్‌లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్‌టికెట్‌పై అభ్యర్థులు తమ తాజా పాస్‌పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్‌లోడ్ చేసిన హాల్‌టికెట్‌పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపాల్ అటెస్ట్‌తో మూడుపాస్ పోర్టు ఫోటోలతోపాటు వెబ్‌సైట్‌లో పొందు పరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్‌కు అందించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, ఆభరణాలు ధరించరాదని, అలాగే మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్‌టికెట్‌ను బ్లూ లేదా బ్లాక్ బాల్‌పాయింట్ పెన్ తోపాటు గుర్తింపు పొందిన ప్రభుత్వం ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమవెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అరగంటకోసారి బెల్‌మోగుతుందని తెలిపారు. మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతకు ముందుగా జిల్లాకు వచ్చిన గ్రూప్–3 పరీక్ష ఓఎంఆర్ పత్రాలను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంలో సీల్‌వేసి పకడ్బందీగా పోలీసు బందోబస్తుతో సీసీకెమెరాల పర్యవేక్షణలో అత్యంత జాగ్రత్తగా భద్రపరిచారు. సమీక్ష సమావేశంలో ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, ఏసీపీ పార్థసారథి, డిపార్ట్మెంటల్ అధికారులు డీఈవో కె.రాము, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, పోలీసుశాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

– నేటి బాలలే రేపటి పౌరులు

–జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ టౌన్, నవంబరు 14 ప్రభాతవార్త :** పిల్లలందరూ చదువుకుంటనే సమాజంలో గౌరవం లభిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని కోర్టువద్దగల బాలసదనంలో మహిళలు, పిల్లలు దివ్యాంగులు, వయోవృద్ధులశాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారిని డి ఫ్లోరెన్స్ అధ్యక్షతన జాతీయ బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా ముఖ్య అతిథిగా పాల్గొని తొలిప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ చదువుకుంటేనే ఇంట్లో సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. అందులోను ఆడపిల్లలు ఖచ్చితంగా చదువుకోవాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారి అభ్యున్నతికి పాటుపడాలని, బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే కాదని, అందరం కూడా బాలల హక్కులు సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం సదనం బాలికలతో కలిసి కేక్ కట్‌చేశారు. అలాగే వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్తులకు బహుమతులను




ప్రధానం చేశారు. అదేవిధంగా బాలబాలికల అభివృద్ధిలో తమవంతు సాయం అందించుటకు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందుగా ఎకనామిక్ రీహాబిలిటేషన్ పథకం కింద దివ్యాంగ లబ్ధిదారులు 13మందికి రూ.50వేలు చెక్కులను కలెక్టర్ పంపిణీచేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డి.ఫ్లోరెన్స్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి ఎల్.రవికాంత్, సీడబ్ల్యుసీ చైర్‌పర్సన్ ఉప్పలయ్య, సభ్యులు శ్రీలత, కవిత, బాలసదనం సూపరింటెండెంట్ వేరొనిక, ఐసీపీఎస్ సిబ్బంది, పీఓ ఐసీ స్వప్న, రాణి, బాలసదనం సిబ్బంది స్రవంతి, కృష్ణవేణి, బాలసదనం పిల్లలు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వాటర్‌బిటిల్స్ అందచేత

*జనగామ టౌన్, నవంబరు 14 ప్రభాతవార్త :*

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలోని 250మంది విద్యార్థులకు వాటర్‌బాటిళ్లను గురువారం అందచేశారు. ఈసందర్భంగా జనగామ–హన్మకొండ డీటీడీఓ ప్రేమకళ మాట్లాడుతూ విద్యార్థులకు వాటర్‌బాటిళ్లు అందుబాటులో లేకపోవడం వల్ల నీరు సరిగా తీసుకోకపోవడం వల్ల అనేక చర్మ వ్యాధులకు గురవుతున్నారని, అలాగే క్లాసులు నడుస్తున్న క్రమంలో తాగునీటికోసం బయటకు వెళ్లడం వల్ల వారు ఆ పీరియడ్‌లోజరుగుతున్నటువంటి పాఠాలను కోల్పోతున్నారని, అలాగే నీరుసరైన రీతిలో తీసుకోకపోవడం వల్ల వారు అనేక రకాలైనటువంటి వ్యాధులు వస్తున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని దాతలు ముందుకు వచ్చి సుమారు రూ.10వేల విలువైన వాటర్‌బాటిళ్లను 250మంది విద్యార్థలకు అందించడం శుభసూచకం అన్నారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర మహిళ కార్యదర్శి అనుపోరిక అనసూయ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి గొప్ప వ్యక్తులు కావాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనగామ జైలర్ పోరిక కృష్ణకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ బి.వాసు, ఉపాధ్యాయులు పి.రతన్‌సింగ్, బి.జయరాం, సరోజన, స్వరూప, స్వాతి, రాములు, రాజయ్య, సారయ్య, పరమేశ్వర్, ఉపేందర్, హరిచంద్ పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలి

*జనగామ, నవంబరు 14 ప్రభాతవార్త :*



ప్రైవేటు పత్తికొనుగోలు చేసే వ్యాపారులు మద్దతు ధరకు పత్తికొనుగోలు చేసేలా ఆదేశాలు ఆవ్వాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌ను బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం కలిసి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిన్నింగ్ మిల్ వద్ద ఉన్న సీసీఐ వారు ప్రతీ రైతు తెచ్చిన పత్తిని వివిధ కారణాలు చెప్పి తిప్పి పింపించకుండా చూడాలని, అలాగే ప్రైవేటు పత్తికొనుగోలు చేసే వ్యాపారులు మద్దతు ధరకు పత్తికొనుగోలు చేసేలా ఆదేశాలు జారీచేయాలని అదను కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీసీ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరశురాములు హత్యపట్ల దోషులను కఠినంగా శిక్షించాలి

*రఘునాథపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో అత్యంత పాశవికంగా, కిరాతకంగా మేస్త్రీపని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న గంపల పరశురాములు అనే దళిత యువకుడిని పర్వత మహేందర్ అనే వ్యక్తి ఇంటికి పిలిపించుకొని కత్తితో దాడిచేసి చంపిన సంఘనపట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్, నాయకులు ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్ అన్నారు. రఘునాథపల్లి మండలకేంద్రంలోని స్థానిక అంబేడ్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్ మాట్లాడుతూ పరశురాములును హత్యచేసిన దుండగునిపై హత్యానేరం, ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసునమోదుతోపాటు పీడీయాక్టు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. మృతుడి కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, మృతుడి పిల్లల విద్యాఖర్చులు ప్రభుత్వం భరించాలని, అదేవిధంగా మృతుడి భార్య అనారోగ్యంగా ఉన్నందున కార్పోరేట్ ఆస్పత్రిలో ఉచితంగా వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కృష్ణ, గిరిమల్లరాజు, కందుకూరి ప్రభాకర్, రాగల ఉపేందర్, సుంచురాజు, రవీందర్, సుధాకర్, రవి, మహేష్, రవి, అబ్బయ్య, ఎల్లయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూజయంతి వేడుకలు

**జనగామ టౌన్, నవంబరు 14 ప్రభాతవార్త :** జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వంగాల కళ్యాణి మల్లారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, మేకల సమ్మయ్య, జనార్ధన్, సంజీవరెడ్డి, మల్లారెడ్డి, ఖామల్, మార్గంరవి, హర్షద్, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





**నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త**

జెడ్‌పిహెచ్‌ఎస్ గురిజాల పాఠశాలలో ఇన్చార్జి ప్రధానో పాధ్యాయురాలు పెద్దిరెడ్డి అర్పిత అధ్యక్షతన బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అర్పిత మాట్లాడుతూ బాల బాలికలు మన దేశానికి సమాజానికి సృజన సంపదలు అని అభివర్ణించారు. కల్లాకపటం తెలియని బాలబాలికలు తమలో దాగివున్న నిగూడ శక్తులను వెలికి తీసుకునే విధంగా ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో చదువుకోవాలని ఆ చదువు చిన్నారుల జీవితానికి వెలుగు కావాలని ఆకాంక్షించారు. పిల్లల నేస్తం భారత తొలి ప్రధాని పండి జవహార్‌లాల్ నెహ్రూ పుట్టిన దినోత్సవ సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులంతా చాచా నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కష్టించి చదువుకొని అత్యున్నత స్థానాలకు ఎదగాలని నెహ్రూ కాన్న కళలని నిజం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారి విద్యార్థిని విద్యార్థులు వివిధ కళారూపాలను ప్రదర్శించారు. చిన్నారి విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమమాలు నృత్యాలు పాటలు పొడుపు కథలు ఉపన్యాసాలు అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ చంద్రశేఖర్, ఎమ్‌ఏ సాదత్, ఏ చంద్రకళ, ఎం నాగరాణి, ఎండి రాయబోస్, వి రవికుమార్, బి రవీందర్, బి రమేష్, ఎం రాజేష్, సిహెచ్ సంతోష్, ఎం రమేష్, మంజుల మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....** జవహార్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జడ్పిహెచ్‌ఎస్ బుదరావుపేట పాటశాలలో మాదిరి పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కే. ఆరిఫ్ హుస్సేన్ సభ అధ్యక్షులుగా వ్యవహరించగా ఎంఈవో శ్రీదేవి, ఎస్‌ఐ సిహెచ్ రఘుపతి, పాఠశాల చైర్మన్ రేణుకలు హాజరై ప్రసంగించారు. నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం భద్రయ్య, సహనాజ్‌బేగం, సారంగపాణి, శ్రీనివాస్, కే. సురేష్. జీసారయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....** బాలల దినోత్సవ వేడుకలు మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. దేశ మాజీ ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. కాగా సిద్దార్థ గురుకులంలో చిన్నారులు వేశాదారణలతో ఆకట్టుకున్నారు. ఇందులో హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేశారు. అలాగే ఎల్లాయిగూడెం పాఠశాల హెచ్‌ఎం భద్రయ్య, మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కాగా బోజర్వు పాఠశాలలో హెచ్‌ఎం ఎర్ర రవీందర్, ఉపాధ్యాయులు వీరన్న, రాజు, పరమేశ్వర్, రమేష్‌ల ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించి విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ అందించారు.

**దుగ్గొండిలో...** విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని మండల ప్రత్యేకాధికారి సంగీత లక్ష్మి అన్నారు. మండల కేంద్రం, మల్లంపల్లి, మహ్మదాపురం హైస్కూళ్లలో గురువారం బాలల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నృత్యాలు పాటలు పాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డా. అరుందతి, ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, భద్రమ్మ, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నరేందర్, ఉపాధ్యాయులు సుశీల, మహేష్, అజీజ్, జుమ్మిలాల్, రావుల దేవేందర్, మహేంద్రనాద్, రఘునందన్, రమేష్, ఇంద్రసేనారెడ్డి, మన్నెం బాబు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....** మండలంలోని మేడపల్లి పాఠశాలలో బాలలు దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం ఏర్పాటు చేసి మేడపల్లి ప్రధానోపాధ్యాయులు ఏ.కృష్ణమూర్తి, ఏపీసీ చైర్ పర్సన్ ఓ.గౌతమి విద్యార్థులకు బహుమతులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, కీర్య, కుమారస్వామి, అనంతగిరి, వాల్య, నెహ్రు, సోమ, మోహన్‌లాల్, నర్సింహరామూర్తిలు పాల్గొన్నారు. నల్లబెల్లి శాఖ గ్రంథాలయంలో ఇంచార్జి రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగినటువంటి కార్యక్రమంలో నెహ్రు చిత్ర పటానికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ సునీత, కల్పన, గ్రంథాలయ పాఠకులు మధు, ఐశ్వర్య, శ్రీకాంత్, రాజు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## పట్టణంలో కలెక్టర్ పర్యటన..
## పలు అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన



**నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ సత్యశారదదేవి గురువారం నర్సంపేట పట్టణంలో పలు కార్యక్రమాల అమలుతీరును పరిశీలించారు. మొదట ద్వారకపేట రోడ్డులోని ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేసి హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని పలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా వార్డెన్ స్థానికంగా ఉండి విద్యార్థుల యోగక్షేమాలు చేసుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని 8వ వార్డులో జరుగుతున్న సర్వే పరిస్థితిని పరిశీలించి పలు అనుమానాలను నివృతి చేశారు. అనంతరం పట్టణ శివారు కాకతీయ మెడికల్ కళాశాలను సందర్శించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. కళాశాలలో ఎలాంటి డ్రక్స్ వాడకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి పరిశీలించారు. అదేవిదంగా నూతనంగా వచ్చిన ఎంబిబిఎస్ విద్యార్థులకు ల్యాబ్, కిట్స్ హాస్టల్ వసతి తదితర అంశాల గురించి ఆరా తీశారు. లెక్చరర్ల గదులు, సిబ్బంది వివరాలు తరగతుల నిర్వాహణ గురించి డాక్టర్లతో చర్చించారు. ఎలాంటి అవసరాలను తమ దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతారని ఆమె తెలిపారు. కలెక్టర్‌తో పాటు స్థానిక ఆర్డీవో ఉమారాణి, ఎంపిడివో శ్రీనివాస్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌దాస్, తహసీల్దార్ రాజేష్ తదితరులు ఉన్నారు.

# ముగిసిన కోడి మంజుల ఉద్యమ ప్రస్థానం

**-పదో తరగతిలోనే మావోయిస్టు పార్టీలోకి**
**-30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానం**
**-అనారోగ్య సమస్యలతో సీపీ ఎదుట లొంగుబాటు**
**-20లక్షల రివార్డు అందించిన సీపీ**




**ఖానాపురం, నవంబర్ 14, ప్రభాతవార్త** మండలంలోని బుదరావుపేట గ్రామానికి చెందిన సిపిఐ మావోయిస్తు పార్టీ స్పెషల్ జోనల్ కమిటి సభ్యురాలు కోడి మంజుల అలియాస్ నిర్మల గురువారం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా ఎదుట లొంగిపోయారు. మంజుల లొంగుబాటు గురించి కమీషనర్ వివరాలు వెల్లడిస్తూ కోడి మంజుల తండ్రి పిపుల్స్‌వార్ దళానికి సానిభూతి పరుడుగా వ్యవహరించేవాడని కోడి కుమారస్వామి అలియాస్ ఆనంద్, కోడి వెంకన్న అలియాస్ గోపన్నలు మావోయిస్టు పార్టీలో పనిచేస్తు నర్సంపేట దళ కమాండెర్‌గా పనిచేసేవారని తెలిపారు. ఎదురు కాల్పుల్లో వీరు మరణించడంతో పిపుల్‌వార్ గ్రూప్ సిద్దాంతాలకు ప్రభావితమైన కోడి మంజుల పదవ తరగతిలోనే తన చదువును మధ్యలోనే నిలిపివేసి 1994 సంవత్సరం, జనవరి నెలలో సిపిఐ(ఎంఎల్) పీపుల్స్ వార్ గ్రూప్ నర్సంపేట దళంలో చేరి అజ్ఞాతంలోకి వెల్లింది. అప్పటి నుండి కోడి మంజుల 1996 సంవత్సరాలో చేర్యాల దళం పనిచేయగా, 1999 సంవత్సరంలో నర్సంపేట దళ కమాండర్ పేరం బుచ్చయ్య ఆలియాస్ సురేందర్‌ను వివాహం చేసుకుంది. ఇదే సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టడంతో పాటు కోడి మంజుల భర్త సురేందర్ 2000 సంవత్సరంలో పోలీసుల ఎదుట లొంగిపోయినాడు. కోడి మంజుల 2001 సంవత్సరంలో మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ సారథ్యంలో ప్రెస్‌టీం ప్రొటెక్షన్ ప్లాటూన్‌లో ఒక సంవత్సర కాలం పనిచేసి 2002 సంవత్సరంలో మహదేవపూర్ డిప్యూటి దళ కమాండర్‌గా పనిచేసిన ఇదే సంవత్సరంలో డివిజనల్ కమిటీ మెంబర్ కుకటి వెంకటి ఆలియాస్ రమేష్‌తో వివాహమయింది. వైద్య చికిత్స కోసం మరో దళ సభ్యురాలితో కలిసి భూపాలపల్లి ప్రాంతానికి వచ్చిన కోడి మంజులను భూపాలపల్లి పోలీసులు 2002, డిసెంబర్ 24వ తేదిన అరెస్టు చేసి జైలుకు తరళించారు. 2004 జైలు నుండి విడుదలైన కోడి మంజుల మరో మారు తిరిగి పీపుల్స్ వార్ గ్రూప్‌తో సంబంధాలు కొనసాగిస్తూ ఆజ్ఞాతంలోకి వెళ్లి మహాదేవపూర్ దళ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టింది. 2005లో మహదేవపూర్, చేర్యాల, మహారాష్ట్ర సిరోంచ డిప్యూటి కమాండర్‌గా పనిచేసింది. 2007 మణుగూర్ దళకమాండర్‌గా పనిచేస్తున్న కోడి మంజుల మావోయిస్తు పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ పరిధిలో ఏరియా కార్యదర్శి, వైద్య బృందానికి బాధ్యురాలిగా 2011 వరకు పనిచేసింది. 2012 దర్బా డివిజనల్ కమిటీ సభ్యురాలిగా పనిచేసి, మరోమారు పార్టీ అదిష్టానం ఆదేశాల మేరకు 2017లో బస్తార్ డివిజనల్ కమిటీ సభ్యురాలిగా బదిలీ వేయడంతో పాటు మొబైల్ పొలిటికల్ స్కూల్ బాధ్యురాలిగా పనిచేసి, 2022లో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా కోడి మంజుల బాధ్యతలు చేపట్టింది.

**-కోడిమంజుల పాల్పడిన నేరాలు....**

కోడి మంజుల తెలంగాణ, ఛత్తీస్‌గడ్ ప్రాంతాల్లో పాల్పడిన నేరాల్లో నింధితురాలు ఇందులో ప్రధానంగా 2013 సంవత్సరంలో దర్బా డివిజన్ పరిధిలో జీరంఘాటి ప్రాంతంలో పోలీసులపై మావోయిస్తుటలతో కల్సి చేసిన దాడి 27మంది పోలీసులను హత్య చేసిన సంఘటనతో పాటు, చిట్యాల, నర్సంపేట, ఏటూరునాగారం, నెక్కొండ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో కోడి మంజుల నింధితురాలు. 2001 సంవత్సరంలో కోవిడ్‌కు గురవ్వడంతో పాటు పలు ఆరోగ్య సమస్యల కారణంగా ఉద్యమంలో పాల్గొనడంలో శరీరం సహకరించకపోవడం. అలాగే తెలంగాణ ప్రబుత్వం ఉద్యమిస్తున్న పురావాస పథకాల ద్వారా ప్రశాంతవంతమైన వాతావరణంలో తన కుటుంబ సభ్యులతో జీవించే కారణంగా కోడి మంజుల లొంగిపోతున్నట్లుగా పోలీస్ కమీషనర్ ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన 20 లక్షల రూపాయల రివార్డు చెక్కును పోలీసు కమీషనర్ చేతుల మీదుగా లొంగాపోయిన కోడి మంజులకు అందజేశారు.

## పట్టణంలో కుక్కల బెడద

**-పట్టించుకోని అధికారులు**



**నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త** నర్సంపేట పట్టణంలో కుక్కల బెడద రోజు రోజుకు ఎక్కువైపోతుంది. వీటిని నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడ పిచ్చికుక్కలు కరిచి చిన్నారులు మృత్యువాత పడుతున్న సంఘటనలు జరుగుతున్నప్పటికి జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పట్టణంలోని అన్ని వార్డులతో పాటు 21, 22, 23వ వార్డులలో కుక్కలు పదుల సంఖ్యలో గుంపులు గుంపులుగా తిరుగుతుండటంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని తిరుగుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పాలకవర్గం కుక్కల బెడదను లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# సహకార సంఘాలతో రైతులకు మేలు

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**- ఘనంగా భారత సహకార వారోత్సవాలు**

రేగొండ, ప్రభాతవార్త:



రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాలు ఎంతో దోహదపడతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. 71వ భారత వ్యవసాయ సహకార సంఘాల వారోత్సవాలను గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ సహకారం సంఘం కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పీఏసీఎస్ ద్వారా ఎంతో మంది రైతులు, చిరువ్యాపారులకు రుణాలు అందిస్తున్నారని అన్నారు. రైతులకు సేవ చేయడానికి సహకార సంఘం రుణపడి ఉంటుందన్నారు. భారతదేశ చరిత్రలో కనువిని ఎరుగని రీతిలో 28 రాష్ట్రాలలో 2 లక్షల రుణమాఫీ చేసినటువంటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఇప్పటివరకు ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా రుణమాఫీ చేయలేదని అన్నారు. గత ప్రభుత్వాలు 7 లక్షల కోట్లు అప్పుల కుప్ప చేసిన ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు ఏకకాలంలో జమ చేసిందని గుర్తు చేశారు. రెండు లక్షల రుణమాఫీ జరగని రైతులు చాలామంది ఉన్నరని వారికి మార్చి 31 లోపు కచ్చితంగా రుణమాఫీ జరుగుతుందని భరోసానిచ్చారు. షాక్ అనే వ్యవస్థ ద్వారా జరుగుతున్నటువంటి లాభాలను కూడా ప్రజలకు తెలియజేసే కొరకే ఈ వారం రోజులపాటు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. రైతులను అన్ని రకాలుగా ఆదుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతును రాజు చేయడం క్షేమంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తూ పనిచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి రైతు ఇంట్లో ఆనందం విరజిల్లేలా ప్రభుత్వ పథకాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి ఓ బాల్య నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసిలు సాయిని విజయ, పులి తిరుపతిరెడ్డి, పత్తి ప్రభాకర్, ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, డైరెక్టర్లు చల్లగురుగుల సుదర్శన్, ఓం ప్రకాష్, సుర సంపత్, బొట్ల మధుసూదన్, అవుల మహేందర్, దాసరి లింగయ్య, నాయకులు పట్టేమ్ శంకర్, మైస బిక్షపతి, కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, సూరం వీరేందర్, మటిక సంతోష్, పాత పెల్లి సంతోష్, బోయిన వినోద్, బండారి దేవేందర్, కొలెపాక సాంబయ్య, ముడతనపల్లి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో సన్న దొడ్డు రకం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి:



కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని కొనుగోలు చేసిన ధాన్యపు బస్తాలకు గుర్తింపు నకు అనువుగా రంగుతో గుర్తులు పెట్టాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఘనపురం మండలం, జంగుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తూకపు పరికరాన్ని పరిశీలించారు. తూకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన రైతులకు వివరించారు. తాలు లేకుండా శుభ్రపరిచిన ధాన్యాన్ని తీసుకురావాలని తేమశాతం 17 ఉంటే తక్షణమే కొనుగోలు చేసి ట్రక్ షీట్ జారీ చేయాలని ఇంఛార్జీలను ఆదేశించారు. కొనుగోలు జరిగిన ధాన్యం మిల్లులకు రవాణా చేయాల్సిన బాధ్యత కేంద్రాలు ఇన్చార్జిలదేనని ఆయన పేర్కొన్నారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఏదేని తేడా వస్తే మీరే బాధ్యులు అవుతారని ఆయన పేర్కొన్నారు. కొనుగోలు చేసిన తర్వాత ధాన్యం తడిచినా, మిల్లర్లు మోసం చేసిన అందుకు బాధ్యత కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలే అవుతారని ఆయన పేర్కొన్నారు. తేడా రాకుండా చూడాల్సిన బాధ్యత మీదేనని ఆయన స్పష్టం చేశారు. తప్పు చేస్తే ఉపేక్షించలేదని రైతులు ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బంది రాకుండా తీకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని ఆయన తెలిపారు. రవాణాలో జాప్యం చేస్తే ట్రాన్స్పోర్ట్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నిసంచులు, తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార అధికారి వాలియా నాయక్, ఎంపీడీవో భాస్కర్, పిఏసీఎస్ చైర్మన్ కుమార్, డైరెక్టర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

రేగొండ : మండలంలోని భాగిర్తి పేట గ్రామంలో నేటి (శుక్రవారం) నుంచి రేణుక ఎల్లమ్మ వారోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బాగిర్తి పేట, దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన గౌడ కులస్తులు వారి ఆరాధ్య దైవం అయిన రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని ఇటీవల నిర్మించారు. రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు రేణుక ఎల్లమ్మ వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

**చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్**

రేగొండ, ప్రభాతవార్త:



నేటి నుంచి జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్ అన్నారు. మండలంలోని తిరుమలగిరి శివారులోని గుట్టల్లో జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రాంగణంలో ఎస్పై సందీప్ కుమార్ ఆధ్వర్యంలో జాతరలో బందోబస్తు నిర్వహించే సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగాజరైన చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాతర్ల అడుగడుగున ట్రాఫిక్ కంట్రోల్ చేసేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి అని అన్నారు. క్యూలైన్ల వద్ద భక్తులు బారులు తీరకుండా ఎప్పటికప్పుడు పంపించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చేరకుండా చూడాలని అన్నారు. జాతరను విజయవంతం చేసేలా సిబ్బంది చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి ఎస్ఐలు శ్రవణ్ కుమార్, ప్రసాద్, అశోక్, చల్లా రాజు, గణపురం, రేగొండ రెండవ ఎస్ఐలు లాల్, ఈశ్వరయ్యా, వంద మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**భూపాలపల్లి, నవంబర్ 05, ప్రభాత వార్త**

జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించుటకు జిల్లా కలెక్టర్, భూపాలపల్లి ఎమ్మెల్యే చర్యలు చేపట్టాలని తితీజుశి ప్రాంత సమితి సభ్యులు వేల్పుల రాజు కుమార్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని సంఘమిత్ర డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఆవరణలో మంగళవారం విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ మరియు గండ్ర సత్యనారాయణ రావు కేవలం విద్య శాఖ సమీక్ష ల కే పరిమితమై నియోజక మరియు జిల్లా లోని విద్య రంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. గత కొన్ని రోజులుగా పలు సంఘటనలు వెలుగు చూస్తున్న కనీస చర్యలు తీసుకోలేదనీ, కేవలం కమిషన్ లు ,కాంటాక్ట్ లా కోసమే సమీక్షలు ఏర్పాటు చేస్తున్నారు అని ఆరోపించారు. తిది హాల్ లలో సమావేశాలు నిర్వహిస్తే విద్యార్థుల సమస్యలు కనబడవని, నేరుగా విద్యార్థుల వద్దకు ,విద్య సంస్థల్లోకి వచ్చి సమస్యకు పరిష్కారం చూపాలన్నారు.

**జయశంకర్ వార్త**

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

**భూపాలపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, శ్రీ జు. లచ్చిరెడ్డి గారి పిలుపు మేరకు గత మంగళవారం నాడు వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రదీప్ జైన్ గారు మరియు ఇతర అధికారులపై జరిగిన దాడిని ఖండిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ ఉద్యోగులు ధర్నా చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లాలోని వివిధ ఉద్యోగులు పాల్గొని నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ ఇనిగాల కృష్ణమూర్తి మాట్లాడుతూ మొన్న వికారాబాద్ జిల్లా లగచర్లలో ప్రభుత్వ ఉద్యోగుల పై జరిగిన దాడి అత్యంత హేయమైన చర్య అని, ఇది కుట్రపూరితంగా జరిగినటువంటి చర్య ఆని, ఇలాంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులకు, కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రక్షణ కల్పించవలసిన అవసరం ప్రభుత్వంపై ఉందని, దాడిలో పాల్గొన్నటువంటి వారినందరినీ కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గారికి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్ జేఏసీ కో కన్వీనర్ బండి శ్రీనివాస్ రాసూరి శ్రీనివాస్ అంతడుపుల శ్రీనివాస్ చంద్రమోహన్ లక్ష్మీనారాయణ మొగిలి కే. శ్రీనివాస్ సురేష్ ఆనందం వావిలాల తిరుపతి ప్రవీణ్ బోయ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల జోలికొస్తే ఊరుకోం..

**టిఈ జేఏసీ చైర్మన్ బూరుగు రవి**

**జయశంకర్ భూపాలపల్లి ప్రభాతవార్త ప్రతినిధి :**

జయశంకర్ భూపాలపల్లి వికారాబాద్ జిల్లా లగచర్లలో ఔషద పరిశ్రమ భూ నిర్వసితుల ప్రజాభి ప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ కలెక్టర్, ఇతర ఉద్యోగుల మీద కొంతమంది రైతుల పేరు మీద జరిగిన దాడిని టిఈ జేఏసీ తీవ్రంగా ఖండిస్తున్నామని, దోషులను కఠినంగా శిక్షించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా టిఈ జేఏసీ చైర్మన్ బూరుగు రవి అన్నారు. దీనికి జయశంకర్ గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఉద్యోగులందరూ టీఈ జేఏసీ ఆధ్వర్యం లో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని బూరుగు రవి అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పట్టికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఒకటి తప్పక ఉంటుందని అంతే గాని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని జిల్లా టీజీవో సహా అధ్యక్షులు సంజీవ రావు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.రాష్ట్రం లో ఏ ఉద్యోగి పై దాడి జరిగిన అన్ని వర్గాల ఉద్యోగులు సంఘటితంగా కండిస్తామని రెవిన్యూ సంఘం జిల్లా అధ్యక్షులు మార్క రాం మోహన్ అన్నారుఉద్యోగుల స్వేచ్ఛను హరిస్తే ఊరుకునేదే లేదని జిల్లా డీటీఫ్ బాద్యులు గోవర్ధన్ గారు మరియు యుటిఎఫ్ బాధ్యులు అన్నారు. ఈ కార్యక్రమం టిఎన్ జిఓస్ స్టేట్ సెక్రటరీ షఫీ అహ్మద్, దశరధ రామ రావు సంజీవరావు, అవినాష్, అజహర్ షరీఫ్ , విజయ భాస్కర్ , సునీత, ట్రెసా ప్రెసిడెంట్ రాంమోహన్ , రజాక్, ఏవో ఖాజా మోయి నొద్దీన్, టీచర్స్ ఆర్గనైజెషన్ యుటిఎఫ్ తిరుపతి , డీటీఫ్ గోవర్ధన్ , టిఎన్ జిఓఎస్ జిల్లా కార్యవర్గం నుండి సహా అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మోతె వేణు, మురళీధర్ రెడ్డి, అలివేలు , గౌస్ ఉద్దీన్, భార్గవ్, విజయ్ బాబు, విజయ, సమిత, శ్రీదేవి, అడగాని శివ మరియు తహసీల్దారులు విజయ లక్ష్మి , సునీత , శ్వేత, నాగరాజు , హేమ పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమే

## -తొర్రూరు డిఎస్పి కృష్ణకిషోర్

*మరిపెడ,నవంబర్14,ప్రభాతవార్త:*

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని తొర్రూరు డిఎస్పి కృష్ణకిషోర్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని గత నాలుగు రోజులపాటు జరిగిన భద్రాద్రి జోన్ క్రీడలు గురువారంతో ముగిశాయి. టెన్నికాయిట్స్ డబుల్ అండర్ 14విభాగంలో మరిపెడ ప్రథమస్థానం, నర్సంపేట ద్వితీయస్థానం, అండర్ 17లో మరిపెడ, పరకాల, అండర్ 19లో మరిపెడ, దమ్మపేట, అండర్ 14,17,19విభాగాల్లో పర్కాల, అక్కిరెడ్డిపల్లి, పాల్వంచ, ముదిగొండ జట్లు గెలుపొందాయి. క్యారమ్స్ డబుల్స్‌లో నర్సంపేట, మణుగూరు, మరిపెడ, సత్తుపల్లి, తిరుమలాయపాలెం, అక్కిరెడ్డిపల్లి జట్లు ప్రథమ, ద్వితీయస్థానంలో నిలిచాయి. క్రీడల్లో గెలుపొందిన జట్లకు డిఎస్పి కృష్ణ కిషోర్ మెమోంటోలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల్లో ఓటమిని సైతం గెలుపుతో సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలతో శారీరక దారుడ్యంతో పాటు స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దయాకర్‌రావు, అద్యాపక బృందం, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, అద్యాత్మిక బృందాలు, క్రీడాకారులు పాల్గొన్నారు.




# ఘనంగా బాలల దినోత్సవం

*మరిపెడ,నవంబర్14,ప్రభాతవార్త:*

మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని బ్యాంకుకాలనీ అంగన్వాడికేంద్రంలో అంగన్వాడి టీచర్ కారంపూడి శ్రీమతి ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వేసాధారణలతో అలరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ఆటలతో పాటు ప్రాథమిక విద్యను నేర్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన పిల్లలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, పిల్లలు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెల్పర్ మాధవి, మౌనిక, లక్ష్మి, కలమ్మ, షెమిమ్, లలిత తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగానికి కాంగ్రెస్ పెద్దపీట

## -ఎమ్మెల్యే రామచంద్రునాయక్

*మరిపెడ,నవంబర్14,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి పెద్దపీట వేస్తూ అధిక నిధులు కేటాయిస్తున్నామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని మోడల్‌స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాదించాలంటే అది కేవలం విద్య నేర్చుకోవడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, విద్యాకమిటీ చైర్మన్ విష్ణు, కాంగ్రెస్ నాయకులు యుగందర్‌రెడ్డి, రాంలాల్, తాజుద్దిన్, ఐలమల్లు, బట్టునాయక్, అఫ్జల్, శ్రీపాల్‌రెడ్డి, నర్సింహరెడ్డి, ఉపేందర్, వెంకన్న, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలి

*మరిపెడ,నవంబర్14,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ పట్టణంలో ఈ నెల 16,17న జరిగే సిపిఎం పార్టీ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని మండలపార్టీ కార్యదర్శి గుండగాని మధుసూదన్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని అబ్బాయిపాలెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశం, రాష్ట్రం అప్పుల పాలవుతుందన్నారు. ఈ మహాసభలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు, మేధావులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న, కందాల రమేష్, రాజశేఖర్, ఉప్పలయ్య, మమత తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినిలకు డిక్షనరీల బహుకరణ

*మహబూబాబాద్ టౌన్,నవంబర్14,ప్రభాతవార్త:*

జాతీయ న్యాయసేవల దినోత్సవం నవంబర్ 9ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు భారత రాజ్యాంగం – న్యాయసేవలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సీనియర్ సీవిల్ జడ్జి సురేష్ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థినిలు కష్టపడి కాకుండా ఇష్టంగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థినిలకు తెలుగు, ఇంగ్లీష్ మీడియం నిఘంటువులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వర్‌రావు, పాఠశాల ప్రధానోపాద్యాయులు వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ప్రధానోపాద్యాయులు వీరస్వామి, సీనియర్ ఉపాద్యాయురాలు గిరిజ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.




మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

# ఘనంగా బాలల దినోత్సవం

*మహబూబాబాద్ రూరల్,నవంబర్14,ప్రభాతవార్త:*

భారతదేశ ప్రథమ ప్రధాని స్వర్గీయ జవహార్‌లాల్ నెహ్రు జయంతిని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని స్థానిక మహాత్మజ్యోతిబాపులే గురుకుల పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించి అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాద్యాయుల జీవితాల్లో కష్టనష్టాలు, దేశాభివృద్ధికి నెహ్రు చేసిన సేవలు, దేశ ప్రగతిలో విద్యార్థుల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# గంజాయి దగ్ధం

*మహబూబాబాద్,నవంబర్14,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా సీజ్‌చేయబడిన ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల తొంబై మూడు వేల(1,28,93000)రూపాయల విలువైన గంజాయిని గురువారం హన్మకొండ లోని కాకతీయ మెడిక్లీన్ ఏజెన్సీ ఉర్సుగుట్ట వద్ద మహబూబాబాద్ జిల్లా ఎస్సి సుధీర్ రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు డ్రగ్ డిస్పోసల్ కమిటీ సభ్యులు అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య, డిఎస్పి తిరుపతిరావుల సమక్షంలో 515.720కేజిల గంజాయిని ద్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్‌లో నమోదైన 24కేసుల్లో మొత్తం 515.730కేజిల గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ, టౌన్ సిఐ దేవేందర్, డోర్నకల్ సిఐ రాజేష్, గూడూరు సిఐ బాబురావు, బయ్యారం సీఐ రవిలు పాల్గొన్నారు.



# పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

## -ఎస్సై తిరుపతి

*బయ్యారం,నవంబర్14,ప్రభాతవార్త:*

బుధవారం సాయంత్రం 7గంటలకు బయ్యారం ఎస్సై కొగిల తిరుపతి తన సిబ్బంది ఖాజా, వెంకటేశ్వర్లు, భద్రుతో కలసి డ్రంక్ అండ్ డ్రైవ్‌ను వెంకట్రాంపురం ఎక్స్‌రోడ్‌లో నిర్వహిస్తుండగా లావుడ్య శేఖర్ అనే వ్యక్తి బైక్‌పై వచ్చి తనను డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తారా అంటూ పోలీసులపై దురుసుగా ప్రవర్తించి పోలీస్‌ల విదులకు ఆటంకం కలిగించిన కారణం చేత సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. పోలీస్ విదులకు ఆటంకం కలిగించిన వారు ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

*చిన్నగూడూరు,నవంబర్14,ప్రభాతవార్త:*



మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు రెహమాన్ మాట్లాడుతూ.. నేటి బాలల రేపటి భావిభారత పౌరులని చాటిచెప్పిన గొప్ప వ్యక్తి చాచా నెహ్రూ అని అతని జన్మదినం సందర్భంగా పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించడం సంతోషకరం అన్నారు. విద్య ద్వారానే విద్యార్థుల గొప్ప జీవితం ప్రారంభమవుతుందన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసం, క్విజ్, పాటలు, నాటికల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు నాగేశ్వర్‌రావు, సతీష్, రఘుపతి, వెంకన్న, నాగేశ్వర్‌రావు, విమల, అబ్దుల్లా, ప్రసాద్, రమేష్, మీరా తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*చిన్నగూడూరు,నవంబర్14,ప్రభాతవార్త:*



మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ చొరవతో మండలంలో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు బిఆర్ఎస్ నాయకులు బొమ్మకంటి వెంకట్‌గౌడ్ అందజేశారు. జయ్యారం గ్రామానికి చెందిన బొమ్మ మహేష్, మన్నెగూడెం గ్రామానికి చెందిన రాసిమల్ల వెంకటమల్లు కూతురు స్వరూపలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూరాకుల సునిత రామకృష్ణ, పిఏసిఎస్ డైరెక్టర్ ఆర్.వెంకన్న, సోమయ్య, మల్సూర్, పెద్దవెంకన్న, రామచంద్రయ్య, కృష్ణ, శ్రీను, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కళాశాల అభివృద్ధికి దాతలు ముందుకురావాలి

*నెల్లికుదురు,నవంబర్ 14, ప్రభాతవార్త*

బడుగు,బలహీన వర్గాల పిల్లలు చదువుకుంటున్న మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కశాశాల అభివృద్ధికి దాతలు ముందుకురావాలని కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాసన,జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనీల్‌కుమార్ అన్నారు.తొర్రూరు మండలానికి చెందిన లక్ష్మిబంజరా యూత్ అసోసియేషన్ అద్యక్షులు నునావత్ రమేష్ చేతుల మీదుగా రూ.4వేల విలువైన ఏడు ఖుర్చీలను అందచేశారు.కళాశాలలో మౌళిక వసతుల కల్పనకు దాతలు,స్వచ్ఛంద సంస్థలు,స్థానికులు ముందుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కవిరాజు,నాగేశ్వర్‌రావు,వెంకటేశ్వర్లు,బాబు,సుదాకర్,శ్రీనివాస్,సతీష్,యాకన్న,అద్యాపకేతరులు ప్రదీఫ్,సై దా,గౌరిశంకం్,లక్ష్మన్ పాల్గొన్నారు.

# రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## సన్నోడ్లకు మద్దతు ధరతోపాటో బొనస్ డబ్బులు

*నెల్లికుదురు/ఇనుగుర్తి,నవంబర్ 14, ప్రభాతవార్త*



రైతును రాజుగా చేయలన్నదే కాంగ్రేస్ పార్టీ ఏకైక లక్ష్యమని,భాతర దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా రైతులు పండించిన వరిసన్నధాన్యంనకు ప్రభుత్వ మద్దతు ధరతోపాటు రూ.500బోనస్ కలిపి ఒకేసారి వారి రైతుల ఖాతాల్లో 48గంటలో జమచేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ రైతులకు సూచించారు.గురువారం మండలంలోని వివిద గ్రామాల్లో రత్తిరాం తండ ా,కాచికల్ ,రామన్నగూ మండలం చిన్ననాగారం గ్రామాల్లో పిఏసిఎస్,ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను నెల్లికుదురు పిఏసిఎస్ చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డి,తొర్రూరు వ్యవసాయ మార్కేట్ చైర్మెన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి,తహశీల్దార్ కె రాజు,ఎంపిడిఓ బాలరాజు,ఏడిఎ శ్రీనివాస్,ఏవో యాస్మిన్,సొసైటీ ఆడిటర్ అనంద్‌బాబులతోపాటు వివిద గ్రామాల రైతులు,నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అయా కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రేస్ ప్రభుత్వం పూర్తిగా రైతు ప్రభుత్వం అన్నారు,రైతులను ఆదుకునేందుకు సన్నవడ్లకు మద్దతు ధర రూ.2320తోపాటు రైతు 1క్వింట సన్నవడ్లను పండించినందుకు బోనస్‌గా రూ.5వందలను మొత్తం కలిపి ఒక్క కింటా సన్నవడ్లకు రూ.2820లను 48గంటల్లో రైతుల ఖాతాల్లో వేస్తుందన్నారు.గత ప్రభుత్వం రైతులనుండి వరిధాన్యం 5,6కిలోల వరకు రైతు దాన్యం కటింగ్ చేసి రైతులను ముంచిందన్నారు.అదే కాంగ్రేస్ మనప్రభుత్వం రైతుల వద్దనుండి కటింగ్ అనేది లేకుండా చర్య తీసుకుని,రైతులకు నష్టం జరుగకుండా చూస్తుందని,ఎక్కడైన పరిస్థితి ఎదురైతే అధికారులకు,అవసరమైతే మాకు పిర్యాదు చేయండని భరోసా కల్పించారు.డిసెంబర్ 30లోపు రూ.2లక్షలపైనున్నా రైతులందరికి రుణమాఫీ అవుతుందని,ఎవ్వరు అధైర్య పడోద్దన్నారు.ప్రభుత్వం రైతులకు పెద్దపీఠ వేస్తుందని,దళారుల మాయమాటలతో మోసపోయి ఆర్థికంగా నష్టం పొవద్దని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి,జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి,బాలాజీ నాయక్,గంజి విజయపాల్‌రెడ్డి,ప్రసాద్‌రెడ్డి,దేవేందర్‌రెడ్డి,ఇట్టి దేవేందర్‌ాండ్డి,నెల్లికుదురు పిఏసిఎస్ సిఈఓ బందారపు యాదగిరి,ఏపిఎం వర్దయ్య,సల ుగు హాన్మంతు,మద్ది రాజేష్,తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్లు,నెలి ్లకుదురు పిఏసిఎస్ డైరెక్టర్లు,మహిళా సంఘాల ప్రతినిధులు,ఏఈఓలు వల్లంల ప్రవీణ్,బెజవాడ మణికంఠ,సిసి మహేందర్,పుల్లయ్య చిన్ననాగారంలో ఏఓ మహేందర్,ఏఈఓ బాస్కర్,కాంగ్రేస్ మండలపార్టీ అద్యక్షులు సతీష్,తమ్మడపల్లి సతీష్,భైరు అశోక్,దాసరి ప్రకాష్‌లతోపాటు అయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జయ్యారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

*చిన్నగూడూరు,నవంబర్14,ప్రభాతవార్త:*

భారతదేశ ప్రథమ ప్రధాని చాచానెహ్రూ జయంతిని పురస్కరించుకొని



మండలంలోని జయ్యారం పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. డిఈవోగా అచ్యుత్‌రెడ్డి, హెచ్.ఎంగా శైలజలు వ్యవహరించారు. విద్యార్థులు ఉపాద్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు ఉషశ్రీ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని చాటిచెప్పిన గొప్ప వ్యక్తి చాచానెహ్రూ అని కొనియాడారు. విద్యార్థి యొక్క గొప్ప జీవితం విద్య ద్వారానే సాద్యమవుతుందని ప్రతి ఒక్కరు ఇష్టపడి చదివి గోప్పస్థాయికి చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్‌పోటీలు, ఉపన్యాసం, నాటికలు, నృత్యాల పోటీలు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందంతో పాటు విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపిన ఉద్యోగులు

*చిన్నగూడూరు,నవంబర్14,ప్రభాతవార్త:*

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌పై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా జెఏసి పిలుపు మేరకు గురువారం భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. కలెక్టర్‌పై దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రామారావు, పంచాయతీ కార్యదర్శులు సోమన్న, అజీమ్, దాసు, శ్రీకాంత్, సాగర్, ఏపిఓ మాధవి, ఎంపిఎం పాపయ్య, కార్యాలయ సిబ్బంది వెంకన్న, ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు చంద్రమౌళికి పరామర్శ

*నెల్లికుదురు,నవంబర్ 14,ప్రభాతవార్త*

మాలమహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద బాస్కర్,మండల అద్యక్షులు కారెం ప్రశాంత్‌లు గురువారం హైద్రాబాద్‌లోని నిమ్స్ అస్పత్రిలో ఇటీవల అనారోగ్యానికి గురై మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నవతెలంగాణ విలేకరీ పెరుమాండ్ల చంద్రమౌళి చికిత్స పొందుతున్న క్రమంలో ఆయనను పరామర్శి,ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు.



## గడ్డిమందు తాగి వ్యక్తి మృతి

*మహబూబాబాద్,నవంబర్ 14,ప్రభాతవర్త :*



గడ్డి మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం జిల్లా కేంద్రం లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బయ్యారం మండలం గంధంపల్లి గ్రామానికి చెందిన కుక్కముడి సురేష్ గత సంవత్సరం నుండి జిల్లా జనరల్ ఆసుపత్రి లో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అతడు బుధ వారం బయ్యారం మండలం చెర్లపల్లి వద్ద గడ్డి మందు తాగాడు. తోటి సెక్యూరిటి గార్డ్ కు సమాచారం ఇవ్వడం తో అతను ఆ రాత్రి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. పరిస్థితి విషమించడం తో గురువారం ఉదయం స్థానిక ధరణి ఆసుపత్రికి తారలించారు. అక్కడ చికిత్సా పొందుతూ మరణించాడు. అతనికి భార్య, కూతురు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.




## పాఠశాలకు అసెంబ్లీ డ్రమ్‌సెట్ బహుకరణ

*గూడూరు, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన అజ్మీర భరత్ అసెంబ్లీ డ్రమ్ సెట్‌ను బహుకరించారు. బాలల దినోత్సవం సందర్భంగా గురువారం ఆ పాఠశాలలో నిర్వహించిన జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకల సందర్భంగా ఈ వితరణ చేపట్టారు. డ్రమ్ సెట్‌తో పాటు పాఠశాల విద్యార్థులకు టైలు, బెల్టులు, ఐడి కార్డులు కూడా భరత్ ఆధ్వర్యంలో అందజేసారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీల చైర్మన్లు కవిత, కిరణ్, కాంగ్రెస్ నాయకుడు



అమరేందర్‌రెడ్డి, హెచ్‌ఎం సక్రు, ఉపాధ్యాయులు రజిత, మహేందర్, ఆకాష్, దస్రు, స్ఫూర్తివాహిని, చాంద్‌పాషా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వివేకవర్ధినిలో స్వయంపాలన దినోత్సవం

*కేసముద్రం, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని శ్రీవివేకవర్ధిని పాఠశాలలో గురువారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయుల అవతారమెత్తి తరగతి గదుల్లో పాఠ్యాంశాలు భోధించడం ప్రత్యేకతను సంతరించుకుంది. బాలల దినోత్సవం సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వయం పరిపాలనా దినోత్సవం సందర్భంగా డిఇఓ, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఎంఇఓలుగా వ్యవహరించి ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులు నందిని, ప్రేమ్‌కుమార్, హరీష్, రిత్విక్‌రెడ్డిలను కరస్పాండెంట్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీద నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేషధారణలతో ఆకట్టుకున్న విద్యార్థులు

*కేసముద్రం, నవంబర్ 14, ప్రభాతవార్త*



మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన లాల్‌బహదూర్ స్కూల్ విద్యార్థులు గురువారం వివిధ వేషధారణల్లో దర్శనమిచ్చి గ్రామస్తులను ఆకట్టుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర భంగా ఆ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర భంగా పాఠశాల విద్యార్థులు పలువురు స్వాతం త్ర్య పోరాట యోధులు, జాతీయ నాయకుల రూపాల్లో వివిధ వేషధారణలను ప్రదర్శించారు. పాఠశాల ఉపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జోగు డాంగయ్య, ఉపాధ్యాయులు సరిత, శారద, శాంత, స్పందన, కల్పన, సౌమ్య, జ్యోతి, భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా పండిత నెహ్రూ జన్మదిన వేడుకలు

*కొత్తగూడ నవంబర్ 14 ప్రభాత వార్త :*

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మన భారతదేశ తొలి ప్రధానమంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జయంతి సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి చిన్నారులకు మరియు కార్యకర్తలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అధికార ప్రతినిధి వజ్జ సారయ్య మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం చూపేది మన పండిత నెహ్రూ కు పిల్లలు అంటే చాలా ఇష్టం అందుకే వారి జన్మదినం సందర్భంగా ఈ రోజును బాలల దినోత్సవం జరుపుకుంటారు అందుకే బాలలందరికీ జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు బాల్యం అనేది ఒక అందమైన ప్రయాణం ప్రతి చిన్నారి ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, గుమ్మడి సమ్మయ్య ఆదర్శ రైతు మండల అధ్యక్షులు, కృష్ణ, మోలానా, సాయి, బిక్షపతి, శ్రీను, ఈరియా, యాకన్న, వెంకన్న, కృష్ణ, బిక్షపతి, స్వామీ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## పంది పంపుల వాగు పై మీనీ రిజర్వాయర్ నిర్మాణం చేయాలి :


*కొత్తగూడెం నవంబర్ 14 ప్రభాతవార్త :*



కొత్తగూడెం ఉమ్మడి జిల్లాలో గల గంగారం మండల పరిసర ప్రాంతం లో గల పుట్టల భూపతి, తిరుమల గండి గ్రామాల పరిధి సరిహద్దులో గల పంది పంపుల వాగు పై మినీ రిజర్వాయర్ నిర్మాణము చేయాలని ఆదివాసి ఎక్కువ పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఉమ్మడి మండల రైతుల కు ప్రజలకు సాగు, తాగు నీరు అంద్నిచ్చాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ డిమాండ్ చేశారు. ఉమ్మడి మండలం లోని వర్షాధారిత పంటల పైన వ్యవసాయం చేస్తున్న రైతులకు నీటి సౌకర్యం కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక నియోజిక వర్గ మంత్రి ఇట్టి రిజర్వాయర్ నిర్మాణం కోసం శ్రద్ద వహించి ఈ ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా తాగు, సాగు నీరు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగం ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం జరిగితే ఇక్కడి వ్యవసాయ భూములు మంచి సాగులోకి వస్తాయని అదే విధంగా ఇక్కడి ప్రజలు ఈ రిజర్వాయర్ నిర్మాణం వల్ల ఈ ప్రాంతం ఎంతో సస్యాశామలం అవుతుందుందని తక్షణమే మంత్రి చొర్వ చూపి ఈ ప్రాంత ప్రజల షేయషు కు పాటు పడాలని కోరారు. కార్యక్రమం లో సిద్దబోయిన సంజీవ్, అలెం జంపయ్య, బూర్క పవన్ తదితరులు పాల్గొన్నా రు.

## గంగారంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవేడుకలు

*నవంబర్14ప్రభాతవార్త*



గంగారాం మండలంలోని పలు పాఠశాలలో బాలల దినోత్సవం స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి స్వయం పరిపాలన దినోత్సవంగా పిల్లలే ఉపాధ్యాయులుగా మరి పాఠాలు బోధించారు మండలంలోని పలు పాఠశాలల్లో నెహ్రు చిత్రపటానికి పూల మాలతో నివాలర్పించారు అనంతరం విద్యార్థులకు జహర్లాల్ నెహ్రు భారతదేశానికి మొదటి ప్రధానిగా ఉన్నారని పిల్లలు అంటే ఆయనకు ఎనలేని ఇష్టమని అందుకే నెహ్రు జన్మదినం సందర్భంగా బలలదినోత్సవం జరుపుకుంటారని తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## వాహనాల వేలం ద్వారా రూ.॥ లక్షలు

*గూడూరు, నవంబర్ 14, ప్రభాతవార్త*



గూడూరు ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో నిర్వహించిన వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.11 లక్షల ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. బెల్లం, పటిక, నాటు సారాయి అక్రమ రవాణాకు సంబంధించిన వివిధ కేసుల్లో సీజ్ కాబడిన వాహనాలకు బహిరంగ వేలాలు నిర్వహిస్తున్న క్రమంలో గురువారం కూడా కొన్ని వాహనాలకు జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో బహిరంగ వేలం వేసారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన సుమారు 120 మంది ఈ వేలం ప్రక్రియలో పాల్గొనగా జిఎస్టీతో సహా ప్రభుత్వానికి మొత్తం రూ.11 లక్షల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

*కేసముద్రం, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని విలేజి కేసముద్రం చైతన్యనగర్ కాలనీకి చెందిన కొమ్ము ముత్తమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను స్థానిక సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్యగౌడ్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా



కుటుంబ సభ్యులకు 50కెజీల బియ్యంతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేసారు. ఈ కార్యక్రమంలో సామల నర్సయ్య, కళాధర్, ప్రశాంత్‌గౌడ్, రాహుల్, రవి, తేజ, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్ వద్ద వ్యక్తి మృతి

*కేసముద్రం, నవంబర్ 14, ప్రభాతవార్త*

కేసముద్రం రైల్వే స్టేషన్ వద్ద గూడూరు మండలం రాజనపల్లి కాలనీతండాకు చెందిన ధారావత్ రవీందర్ (27)అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. రైల్వే స్టేషన్ వద్ద గురువారం ఉదయం ఇతని మృతదేహాన్ని గుర్తించగా వివరాలు సేకరించగా గత కొన్ని సంవత్సరాలుగా టిబి వ్యాధితో బాధపడుతున్న రవీందర్ వైద్య చికిత్స కొరకు గుంటూరు వెళ్లి వస్తూ గురువారం ఉదయం కేసముద్రం రైల్వేస్టేషన్‌లో రైలు దిగాడని, ఆ తర్వాత అస్వస ్థతకు గురై రక్తపు వాంతులు చేసుకొని మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య అనుష ఇచ్చిన ధరఖాస్తు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## బాలల దినోత్సమే నెహ్రూ జన్మదినోత్సవం

*కొత్తగూడ నవంబర్ 14 ప్రభాతవార్త:*

మండలంలోని సాదిరెడ్డిపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల సాదిరెడ్డిపల్లి లో ఈరోజు జరిగినటువంటి బాలల దినోత్సవం కార్యక్రమాన్ని గురువారం సాజిరెడ్డిపల్లి పాఠశాల ఉపాధ్యాయులు., విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి గొప్పతనం గురించి చెప్పడం జరిగింది. భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రి అయినప్పటికీ ఆయన పిల్లలతో సమయాన్ని కేటాయించేవారు , ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం అందువల్ల నెహ్రూ గారి జన్మ దినాన్ని బాలల దినోత్సవం గా భారత ప్రభుత్వం ప్రకటించింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మా పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నటువంటి విద్యార్థి వినాయక్ కబడ్డీ పోటీల్లో 14అండర్ విభాగంలో పాఠశాల తరఫున జాతీయ స్థాయిలో ఎన్నిక కావడం జరిగింది . పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అందరూ ఘనంగా సన్మానించడం జరిగింది. మరియు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే .శ్రీనివాస్ మ్యాథమెటిక్స్ టీచర్ , శ్రీనివాసరావు ఫిజిక్స్ సార్, హరినాథం ఇంగ్లీష్ సారు కృష్ణమూర్తిగారు తెలుగు సారు లక్ష్మీనారాయణ గారు బయాలజీ సార్ సదర్ గారు మరియు రవికుమార్ వి .కృష్ణ గారు లింగయ్య గారు రమాదేవి మేడం మరియు అందరూ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## రూటు అధికారులు, చీఫ్ సూపరిండెంట్ల విధులు అత్యంత కీలకం..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.. జిల్లాలో 17పరీక్షా కేంద్రాల ఏర్పాటు**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

గ్రూపు3 పరీక్ష నిర్వహణలో రూటు అధికారులు, చీఫ్ సూపరిండెంట్ల విధులు అత్యంత కీలకమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో పరీక్ష నిర్వహణకు విధులు కేటాయించిన డిపార్ట్మెంట్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూటు అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 7గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 17పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 3703మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. 17మంది పరిశీలకులు, 34మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఒక బయోమెట్రిక్ సూపర్‌వైజర్‌ను నియమించినట్లు తెలిపారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ పోలీసన ఎస్కార్ట్ భద్రతతో తరలించడానికి క్లోస్ట్ వాహనాలు ఏర్పాటుతో పాటు ఐదు మంది రూటు అధికారులను నియమించామని తెలిపారు. 14మంది దివ్యాంగ అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని వారికి ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన వారిని స్క్రైబ్స్‌గా నియమించినట్లు తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేక గదిని కేటాయించాలని, వారికి అదనంగా 50నిమిషాలు సమయం ఇవ్వాల్సి ఉందని అన్నారు. ఈనెల 17, 18 తేదీల్లో జరుగనున్న ఈ పరీక్ష 17వ ఉదయం, మధ్యాహ్నం ఉంటుందని, ఉదయం 8:30గంటల నుండి, మధ్యాహ్నం 2గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. ఉదయం 9:30, మధ్యాహ్నం 2:30గంటల సమయం తదుపరి అభ్యర్థులను పరీక్షాకేంద్రాల్లోకి అనుమతించరని, గేట్లు మూసేస్తారని తెలిపారు. అలాగే 18వ తేదీ పరీక్షకు 8:30నుండి పరీక్షా కేంద్రాలకు అనుమతి ఉంటుందని, 9:30 తదుపరి గేట్లు మూసేయ్యాలని ఆదేశించారు. పరీక్ష పూర్తి అయ్యేవరకు అభ్యర్థులను బయటకి పంపొద్దని ఆదేశించారు. బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని సూచించారు. ప్రతి 30నిమిషాలకు బెల్ కొట్టాలని, ముగింపు 5నిమిషాల ముందు వార్నింగ్ బెల్ కొట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలన్నారు. అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని వైద్యాధికారికి సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను నిశిత పరిశీలన తదుపరి అనుమతించాలని, తనిఖీ కొరకు పురుషులకు, మహిళలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రం ముందర, చీఫ్ సూపరిండెంట్ హాలు, పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు పరీఓఆ కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి వ్యర్థాలు, పేపర్లు లేకుండా పరిశుభ్రం చేయాలన్నారు. ప్రశాంత వాతావరణం కోసం అన్ని కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేయాలని, అలాగే పరీక్షా కేంద్రం పరిసరాల్లోని జిరాక్స్ కేంద్రాలను మూసేయ్యాలని సూచించారు. పరీక్ష సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అనంతరం ఏర్పాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈసమావేశంలో పరీక్ష జిల్లా నోడల్ అధికారి విజయలక్ష్మీ, పోలీస్ నోడల్ అధికారి కిషన్, కో6ఆర్డినేటర్ వెంకన్న, ఆర్టిఓ సంధాని, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్, ఆర్డీఓ మంగిలాల్, కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినోద్దిన్, తదితరులు పాల్గొన్నారు.





## సర్వేలో కచ్చితమైన వివరాలను నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్,నవంబర్14,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో కచ్చితమైన సమాచారాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సేకరించిన సమాచారం ఆన్‌లైన్‌లో డాటా ఎంట్రీ నమోదు కోసం ఇప్పటికే డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా 973మంది ఆపరేటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. జిల్లాలో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల సంబంధిత అధికారులు కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడాలన్నారు. కొత్తగూడ మండలకేంద్రంలో గిరిజన కార్పోరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడం జరిగిందన్నారు. తొర్రూరు మండలకేంద్రంలో బాలాజి ఇండస్ట్రీస్ కాటన్ కొనుగోళ్లను జిల్లా మార్కెటింగ్ అధికారి సందర్శించడం జరిగిందన్నారు. గ్రూప్-3 పరీక్షల నిర్వహణ కోసం నియమించిన ప్రత్యేక అధికారులు సంబంధిత కేంద్రాల్లో వసతుల ఏర్పాట్లను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పిసీఈవో పురుషోత్తం, డిప్యూటి సీఈవో నర్మద, డిపిఓ హరిప్రసాద్, డాటా ఎంట్రీ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

## ఈనెల 23,24న ప్రత్యేక ఓటరు నమోదు

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**



**జనగామ టౌన్, నవంబరు 14 ప్రభాతవార్త :**

ఈనెల 23, 24న నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు, సవరణల క్యాంపెయిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని ప్రత్యేక సారాంశ పునశ్చరణ (ఎస్ఎస్ఆర్) 2025కి సంబంధించిన కీలక నవీకరణలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరన మాట్లాడుతూ 2024 ఫిబ్రవరిలో 7,48,570మంది ఓటర్లతో పోలిస్తే ప్రస్తుతం జిల్లాలో 7,57,982మంది ఓటర్లు ఉన్నారని, ఇటీవల 9,10తేదీల్లో నిర్వహించిన ఓటరు నమోదు క్యాంపెయిన్‌లో జిల్లాలోని పోలింగ్‌కేంద్రాలకు 505దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈనెల 23, 24తేదీల్లోను ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొత్త ఓటర్లనమోదు, సవరణలు చేసుకోవచ్చని, బీఎల్ఓలు, ఆయా పోలింగ్‌కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని, జిల్లా ప్రజలందరూ ఈ క్యాంపెయిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 1,067దరఖాస్తులు అందగా వాటిలో 819దరఖాస్తులను ఆమోదించామన్నారు. ఈనెల 23న ముసాయిదా జాబితాను విడుదల చేసి వచ్చేనెల డిసెంబరు 12వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎస్ఎస్ఆర్ 2025కోసం సమగ్రమైన ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించడంలో సహకరించాలని వివిధ పార్టీల ప్రతినిధులను కోరారు. సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టుల కదలికపై పటిష్ట నిఘా ఉండాలి..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

**ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి :**

మావోయిస్టుల కదలికలపై పటిష్ట నిఘా ఉండాలని, గంజాయిని పూర్తిస్థాయిలో అరికట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం ఎస్పి మహాదేవపూర్ పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డులను పరిశీలించి, కేసుల స్థితి గతులు అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్‌లో సిబ్బంది పనితీరు, నమోదయ్యే కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల పనితీరు, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు, నివారణ చర్యల గురించి అడిగి తెలుసుకుని, పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..మహాదేవ్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధి మహారాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నందున మావోయిస్టుల కదలికపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల భద్రతకై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బాధితులు ఫిర్యాదు చేయగానే విచారణ జరిపి, న్యాయం చేయాలన్నారు. పోలీసులు క్రమశిక్షణగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని అన్నారు. ఆ తర్వాత అధికారులతో కలిసి పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పి, పీఎస్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ గడ్డం . రామ్ మోహన్ రెడ్డి, సీఐ కే . రామచంద్రరావు, ఎస్సై కే .పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## విద్యార్థులు కష్టపడి చదివి ఆశయం నెరవేర్చుకోవాలి

**సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్**

**జనగామ టౌన్, నవంబరు 14 ప్రభాతవార్త :**

విద్యార్థులు కష్టపడి చదివి వారి ఆశయం నెరవేర్చుకోవాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీనియర్‌సివిల్ జడ్జి సి.విక్రమ్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవాలని ఆశయాలు ఏర్పర్చుకొని దానికి అనుగుణంగా కష్టపడి చదువుకొని ఆశయం నెరవేర్చుకోవాలన్నారు. అలాగే పిల్లలతో నేను విజయం సాధించడం కోసమే పుట్టాను అని పిల్లలు అందరితో పలికించారు. మనకు ఒక ఆవయం ఏర్పర్చుకున్నప్పుడు ఎన్నో అవరోధాలు ఏర్పడుతాయని, దానిని తట్టుకొని విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.కుమారస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సమగ్ర సర్వేపట్ల కొంతమంది ప్రజల్లో అసహనం

**భూ.. వివరాలు ఎందుకో..**

**పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**మహబూబాబాద్**



**రూరల్,నవంబర్14,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 9నుండి ప్రారంభించిన కులగణన, సమగ్ర సర్వేపై కొంతమంది ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు తమ వ్యక్తిగత భూ వివరాలను ఎందుకు చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల దృష్ట్యా గోప్యంగా ఉండాల్సిన వివరాలు బయటకు చెప్పడంతో ఎం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై సర్వే చేయాలనుకుంటే కేవలం కులగణన మాత్రమే చేస్తే సరిపోతుందని అన్ని వివరాలను ఎందుకు తీసుకుంటున్నారో అర్థంకావడం లేదని పలువురు అంటున్నారు. ప్రజలకు ఉండబడినటువంటి వాహనాలు, ఇంట్లో సామాగ్రి, కొనుగోలు చేసిన ప్లాట్ల వివరాలు, ప్రభుత్వం నుండి పొందే సంక్షేమ పథకాలు ఇలా అన్ని రకాల వివరాలను నమోదు చేసుకోవడంతో రాబోయే రోజుల్లో తమకు ప్రభుత్వ పథకాలు వస్తాయో రావో అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలనుకుంటే జనాభా ప్రాతిపదికన కుల గణన మాత్రమే చేయాలని, భూముల వివరాలు అక్కర్లేదని మేధావులు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మహబూబాబాద్ అధనపు కలెక్టర్(రెవెన్యూ)గా వీరబ్రహ్మాచారి

*మహబూబాబాద్,నవంబర్14,ప్రభాతవార్త:*
మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్(రెవెన్యూ)గా కె.వీర బ్రహ్మాచారి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. వారు గతంలో జయశంకర్ భూపాలపల్లి, మెదక్, సూర్యాపేట రెవెన్యూ డివిజనల్ అధికారిగా, నల్లగొండ జెడ్పి సిఈవోగా బాధ్యతలు నిర్వహించారు.



## రైతుల సహకారంతోనే సొసైటీల అభివృద్ధి

### -సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి

*బయ్యారం,నవంబర్14,ప్రభాతవార్త:*
రైతుల సహకారంతోనే సహకార సంఘాలు ఏర్పాటు కావడం జరిగిందని బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని రైతు సహకార సంఘం కార్యాలయంలో సీఈవో అనూష ఆధ్వర్యంలో జరిగిన వార్షిక వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడుతూ 1905సహకార సంఘాలు అనధికారికంగా పనిచేశాయని 1956ఉమ్మడి రాష్ట్రంలో సహకార సంఘాలు ఏర్పాటు కావడం జరిగిందన్నారు. సంఘాల సంఘటితంతో ఫలాలు అందరికి అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంజి, ప్రవీణ్, శ్రీనివాస్, నాగమణి, శ్రీనివాస్, శ్రీను, రాకేష్, వెంకటేష్‌రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారం మండల ప్రత్యేక అధికారిగా పురుషోత్తం

*బయ్యారం,నవంబర్14,ప్రభాతవార్త:*
మహబూబాబాద్ జిల్లా పరిషత్ సీఈవో డి.పురుషోత్తం బయ్యారం మండల పరిషత్ కుటుంబ సర్వే ప్రత్యేక అధికారిగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో విజయలక్ష్మి, కార్యాలయ సిబ్బంది వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. అదేవిధంగా కొత్తపేట గ్రామపంచాయతీ నందు జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో సుబ్రమణ్యం, సూపరింటెండెంట్ దైవదీనం పాల్గొన్నారు.




## స్వాతంత్ర్య సమరయోధురాలు మృతి

*మహబూబాబాద్,నవంబర్14,ప్రభాతవార్త:*
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిల్ల నరసాయమ్మ విజయవాడలో అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా హర్యానా మాజీ సిఎం భూపేందర్‌సింగ్ హుడా సంతాపం వ్యక్తం చేసినట్లు తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం రాష్ట్ర ప్రతినిధి సింగు రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి విముక్తి కోసం రాంపిల్ల సూర్యనారాయణ, నరసాయమ్మలు అనేక పోరాటాలు నిర్వహించి జైలుజీవితం గడిపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో కృష్ణ మిల్క్ డైరీ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



## నేడు శ్రీసోమేశ్వర ఆలయంలో అఖండజ్యోతి

*పాలకుర్తి, నవంబరు 14 ప్రభాతవార్త :*
పాలకుర్తి మండలకేంద్రంలో కార్తీకపౌర్ణమి పురస్కరించుకొని దక్షిణ భారతదేశంలో అఖండ జ్యోతిని నిర్వహిస్తున్న మూడవ దేవస్థానం పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం అఖండ జ్యోతి గిరిప్రదక్షిణకు ఏర్పాట్లు చేశారు. తిరువన్నామలై అరుణాచలం స్ఫూర్తితో పాలకుర్తి ఆలయ గుట్టపై 8అడుగుల వెడల్పు, నాలుగు అడుగుల ఎత్తులో ప్రత్యేకంగారూపొందించిన భారీ ప్రమిదలోఒక టన్ను నువ్వులనూనె, ఆవునెయ్యి, రెండుక్వింటాళ్ల ముద్దకర్పూరంతో అఖండ జ్యోతిని వెలిగిస్తారు. వేలాదిగా తరలివచ్చే భక్తుల సమక్షంలో లక్షదీపోత్సవం, గిరిప్రదక్షిణ, అఖండ జ్యోతి 5గంటలకు ప్రారంభమవుతుందన్నారు. అఖండ జ్యోతిని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా ఉత్తరకాశీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి, దేవాదాయశాఖ మంత్రి కొడా సురేఖ, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరు కానున్నారు. అఖండ జ్యోతికి అవసరమైన నూనె, వత్తులు, కర్పూరాన్ని భక్తుల నుంచి సేకరించారు. ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసుబందో బస్తు, అవసరమైన ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో మోహన్‌బాబు తెలిపారు.



## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

*పాలకుర్తి, నవంబరు 14 ప్రభాతవార్త :*
పాలకుర్తి మండలకేంద్రంలో బాలల దినోత్సవం సందర్భంగా చెన్నూరు హైస్కూల్ విద్యార్థిని విద్యార్తులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్లను పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు డ్రగ్స్, సెల్‌ఫోన్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్‌ఐ పవన్‌కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పుస్కూరి రమేష్‌రావు, లయన్స్‌క్లబ్ చైర్మన్ కారుపోతుల వేణు, లయన్స్‌క్లబ్ కారుపోతుల వెంకటయ్య, మొలుగూరి యాకన్న, వీఆర్ ఫౌండేషన్ అధినేత, కారుపోతుల శ్రీను, మాజీ ఎంపీపీ జంపాల అంజయ్య, పుస్కూరి కళింగరావు, పుస్కూరు రాజు, మాదాస్ హరీష్, నారగోని ప్రభాకర్ పాల్గొన్నారు.



## సిపిఎం కురవి మండల కార్యదర్శిగా మలేడి కోటయ్య

*కురవి,నవంబర్14,ప్రభాతవార్త:*



సిపిఎం కురవి మండల కార్యదర్శిగా బలపాల గ్రామానికి చెందిన మలేడి కోటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కమిటీ సభ్యులుగా నల్లపు సుధాకర్, పిట్టల వెంకన్న, నాలం వెంకన్న, మనోహర్, సత్యం, జక్కుల మల్లయ్య, పొతుగంటి మల్లయ్య, కట్ల కృష్ణయ్య, తిరుపతి, కిషన్, మంజులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా కోటయ్య మాట్లాడుతూ మండలంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని, రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి మరింత కృషిచేస్తామన్నారు.

## అధనపు కలెక్టర్‌ను కలసిన గెజిటెడ్ ఉద్యోగసంఘం బాధ్యులు

*మహబూబాబాద్,నవంబర్14,ప్రభాతవార్త:*
మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్(రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన కె.వీర బ్రహ్మాచారిని గురువారం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ రఫి, కార్యదర్శి కొప్పు ప్రసాద్, ఉపాధ్యక్షుడు సురేష్, సోమ్లు, రంజిత్, ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు భగవాన్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## మార్కెట్‌యార్డుకు మూడు రోజుల సెలవు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్14,ప్రభాతవార్త:*
మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు మూడురోజులు సెలవులు ఉన్నాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15న గురునానక్ జయంతి, 16న వారంతపు సెలువు, 17న ఆదివారం కావున మూడు రోజుల సెలువులు ఉన్నాయని ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈ నెల 18న సోమవారం మార్కెట్ పునప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ మూడు రోజులు రైతులు వ్యవసాయ సరుకులు మార్కెట్‌కు తీసుకరావోద్దని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తున్న దాతలు

*బచ్చన్నపేట, నవంబరు 14 ప్రభాతవార్త :*
ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు అని మాజీ సర్పంచ్ మాసపేట రవీందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపురం గ్రా మంలో ఉన్నతపాఠశాలలో పాఠశాల అభివృద్ధి కోసం ఎస్‌వైఆర్ ఫౌం డేసనన చైర్మన్ సామల సందీప్‌రెడ్డి 20వేలు విలవగల ప్రింటర్‌ను, అవనగంటి నవీన్‌కుమారన రూ.20వేల విలువైన కంప్యూటర్, ఎననఆర్ఐ మాసపేట అంజన్‌రెడ్డి రూ.10వేలు, దొంతిరి నరసింహారెడ్డి రూ.20వేల విలువైన అంప్లీఫైర్‌ను, అర్కాల తిరుపతిరెడ్డి రూ.5వేలు, కల్లూరి నవీన్‌రెడ్డి రూ. 10వేలు, చంద్రశేకర్,శశిధర్, రాజు, జీవన్‌కుమార్‌లు కలిసి రూ.20వేలు పాఠశాల విద్యార్థులకు సాయంగా అందచేశారు. కార్య క్రమంలో విద్యాశాఖ జిల్లా అధికారులు నర్సింహరావు, తోటరాజు, శ్రీని వాస్, ప్రధానోపాధ్యాయులు బి.ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

